అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 03-11-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00
సంపుటి : 10 సంచిక : 304
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar



నల్లమల అందాలు చూసొద్దామా!

సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం

రెండేండ్ల తర్వాత కదిలిన లాంచీ

13లో

రెండేండ్ల తర్వాత నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణాన్ని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రారంభించింది. శనివారం ఉదయం 10 గంటలకు 40 మంది ప్రయాణికులతో బయల్దేరిన లాంచీని నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ పూజలు చేసిన అనంతరం జెండా ఊపి ప్రారంభించారు.



ఎంపీల హక్కులు అణగదొక్కొద్దు

సీపీఐ(ఎం) హెచ్చరిక

న్యూఢిల్లీ : పార్లమెంట్ సభ్యుల హక్కుల ఉల్లంఘనను తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో హెచ్చరించింది. వెనిజులా రాజధాని కారకస్‌లో ఫాసిజానికి వ్యతిరేకంగా పార్లమెంటేరియన్ల ఫోరం కార్యక్రమానికి హాజరయ్యేందుకు గానూ సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి.శివదాసన్‌కు రాజకీయ అనుమతిని నిరాకరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. పాలక పార్టీ అభిప్రాయాలకు అనుగుణంగా లేని వాణిని అణచివేసేందుకు జరిగిన ప్రయత్నమే ఇదని విమర్శించింది. వెనిజులా నేషనల్ అసెంబ్లీ నిర్వహిస్తున్న పార్లమెంటేరియన్ల ఫోరం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా సీపీఐ(ఎం)కు వెనిజులా పార్లమెంట్ నుంచి ఆహ్వానం అందింది. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు డాక్టర్ వి.శివదాసన్‌ను పార్టీ నామినేట్ చేసింది. ఈ కార్యక్రమంలో పలు దేశాలకు చెందిన పార్లమెంటేరియన్లు పాల్గొంటున్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతి లభించినా విదేశాంగ శాఖ శివదాసన్‌కు రాజకీయ అనుమతిని నిరాకరించడం తీవ్ర విచారకరమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇది ఒక పార్లమెంట్ సభ్యునిగా ఆయనకు గల హక్కులను ఉల్లంఘించడమేనని విమర్శించింది. రాజకీయ విపక్ష విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని సీపీఐ(ఎం) విమర్శించింది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా లేని వ్యక్తులు తమ అభిప్రాయాలు తెలియజేయకుండా వారి నోరు నొక్కడమే చేయగలదని పేర్కొంది. ఈ అంశం ప్రతిపక్షాలకు, పార్లమెంట్ సభ్యులకు తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

నాలుగేండ్లూ రేవంతే సీఎం

రెండోసారి ఎవరనేది అధిష్టానమే నిర్ణయిస్తుంది



- సంక్రాంతిలోపు గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు
- రాష్ట్రంలో 20 లక్షల ఇండ్ల నిర్మాణమే లక్ష్యం
- ఇందిరమ్మ ఇండ్లకు బహు పేదరికమే కీలకం
- లబ్దిదారుల ఎంపిక బాధ్యత గ్రామసభలదే
- ఈ నెల 30లోపు కొత్త ఇండ్ల నిర్మాణం ప్రారంభం
- 20 లోపు లబ్దిదారుల ఎంపిక పూర్తి
- ప్రత్యేక యాప్‌లో ఇండ్ల వివరాలు అప్‌లోడ్
- నాలుగు దశల్లో నిధులు విడుదల
- కేంద్రం ఎంత ఇచ్చినా తీసుకుంటాం...మిగతాది సర్కారే భరిస్తుంది : ఇష్టాగోష్టిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తమ ప్రభుత్వానికి ఒక నెల నాలుగేండ్ల సమయం ఉందనీ, అప్పటివరకు రేవంతే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరిగి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనీ, అప్పుడు సీఎం ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పారు. ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి ప్రతిపక్షాల నేతలు అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయనీ, వచ్చే సంక్రాంతి నాటికి కొత్త పాలక వర్గాలు కొలువుదీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఇష్టాగోష్టిగా విలేకర్లతో మాట్లాడారు. రానున్న 15 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా సిద్ధమవుతుందని తెలిపారు. మొదటి దశలో స్థలాలు ...13లో

మీకంటే మేమే బెటర్

మోడీ వ్యాఖ్యలన్నీ అవాస్తవాలు, అపోహలు...

- ప్రతీ హామీని నిబద్ధతతో అమలు చేస్తున్నాం
- ఉద్యోగాల కల్పనలోనూ ముందంజలో ఉన్నాం
- ప్రధాని కామెంట్లకు సీఎం రేవంత్ కౌంటర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంపైనా, ప్రభుత్వంపైనా ప్రధాని నరేంద్రమోడీ అపోహలు, అవాస్తవాలతో కూడిన ప్రకటన చేశారని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అధికార దుర్వినియోగం తర్వాత గతేడాది డిసెంబర్ 7న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన దరిమిలా ఉత్సాహం, నమ్మకం పెరిగాయని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే మొదటి హామీ మహిళలకు టీజీఎస్ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం, రెండో హామీ రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీని రూ.10 లక్షలకు పెంచినట్టు గుర్తుచేశారు. గడిచిన 11 నెలల్లో సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి వెచ్చించకుండా 101 కోట్ల ఉచిత బస్సు ట్రిప్పుల్లో ప్రయాణించారనీ, దీంతో వారికి రూ.3,433.36 కోట్లు మిగిలాయని చెప్పారు. ఏడాది పాలన కంటే ముందే భారతదేశ చరిత్రలోనే రైతును రాజును చేస్తూ 22,22,365 మందికి రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ఒక్కో రైతుకు అత్యధికంగా రూ.2 లక్షల చొప్పున కేవలం 25 రోజుల్లోనే రూ.18,000 కోట్ల రుణమాఫీ అమలు చేసినట్టు వివరించారు. ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యంతో మహిళలు తమను ఆశీర్వదిస్తున్నారని గుర్తుచేశారు.

తెలంగాణలో గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తుంటే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలను ప్రజలు భరించలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణలో 1.31 కోట్ల గ్యాస్ సిలిండర్లను 42,90,246 మందికి అందజేసినట్టు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దకాలం పాటు యువతకు ఉద్యోగాల కల్పన, పరీక్షల నిర్వహణలో విఫలమైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల కన్నా తక్కువ కాలంలోనే గ్రూప్ 1, 2, 3, 4 ఇలా అన్ని రకాల పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తూ 50 వేల ...13లో



వందశాతం వర్సిటీల ప్రక్షాళన

- విశ్వవిద్యాలయాల గౌరవాన్ని పెంచాలి
- దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలి
- సమగ్ర అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలి
- మంచి పని చేసేందుకు స్వేచ్ఛనిస్తాం
- తప్పు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకుంటాం
- నూతన వీసీలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

13లో

నాలుగు రోజులకో జర్నలిస్టు హతం



చాలా కేసుల్లో శిక్షలు పడని వైనం

యునెస్కో నివేదిక స్పష్టం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

2022-23లో ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్ట్ మరణించాడని, జర్నలిస్టుల హత్యలకు సంబంధించిన చాలా కేసుల్లో శిక్షలు పడటం లేదని యునెస్కో స్పష్టం చేసింది. యుఎన్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) శనివారం నివేదిక విడుదల చేసింది. జర్నలిస్టుల మరణాలు 38 శాతం పెరిగాయని, వీటిని ఆపాలని ప్రభుత్వాలను కోరింది. జర్నలిస్టుల మరణాలు పెరుగుదల "ఆందోళనకరం" అని నివేదికలో స్పష్టం చేసింది. "సత్యాన్ని అనుసరించడం, వారి కీలకమైన పనిని చేస్తున్నందుకు 2022-23లో ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్ట్ చంపబడ్డాడు" అని యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రీ అజౌలే తెలిపారు. ఈ నేరాలు తగ్గేలా మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆమె ప్రపంచ దేశాలను కోరారు. 2022-23లో సంఘర్షణలను కవర్ చేస్తూ మరణించిన వారిలో స్థానిక జర్నలిస్టులు 86 శాతం ఉన్నారని యునెస్కో నివేదిక పేర్కొంది. 2023లో పాలస్తీనాలో అత్యధిక కేసులు నమోదయ్యాయని, 24 మంది జర్నలిస్టులు తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ మరణించారని స్పష్టం చేసింది. గతేడాది అక్టోబర్ నుంచి గాజా, ఇజ్రాయిల్, లెబనాన్‌లలో మరణించిన జర్నలిస్టుల సంఖ్య 135 కంటే ఎక్కువగా పెరిగింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయిల్ యుద్ధాలను కవర్ చేస్తున్నప్పుడు జర్నలిస్టులు ప్రమాదాన్ని ఎదుర్కొన్నారు. ఇజ్రాయిల్ ...13లో

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపు

ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ హాస్టళ్లతోపాటు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఆర్ఈఐఎస్)లో చదువుతున్న ...6లో

జనవరి 9న ఓటర్ల తుది జాబితా ఖరారు

- అక్టోబర్ 29 నాటికి 3,34,26,323 మంది ఓటర్లుగా నమోదు
- గతం కంటే 1.8 శాతం పెరుగుదల : తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి



13లో

మెట్రో రెండో దశకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

13లో

పరిపాలనా అనుమతులతో జీవో జారీ

25 నుంచి పార్లమెంట్

డిసెంబర్ 20 వరకు కొనసాగింపు

13లో

వక్ఫ్, జమిలీ వంటి కీలక, వివాదాస్పద బిల్లులపై చర్చ

జనవరిలో పంచాయతీ ఎన్నికలు?

వడివడిగా అడుగులేస్తున్న సర్కార్

- కుల గణన, ఓటరు నమోదు, ఇందిరమ్మ ఇండ్ల హడావుడి అందుకే
- ఎలక్షన్లు నిర్వహించకపోవటం వల్ల కేంద్రం వద్ద రూ.1,800 కోట్లు పెండింగ్
- ప్రక్రియ పూర్తయితే వాటిని రాబట్టుకోవచ్చని అంచనా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే కొత్త సంవత్సరం (2025)లో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నారా? అందుకు సంబంధించి కసరత్తులు షురూ అయ్యాయా? అంటే అవుననే అంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. 2025లో నిర్వహించబోయే అన్ని ఎన్నికలకు ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం రూపొందించటం, ఈనెల ఆరు నుంచి కుల గణన ప్రారంభం కానుండటం, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను త్వరలోనే ఎంపిక చేస్తామంటూ మంత్రి పొంగులేటి ప్రకటించటం తదితర పరిణామాలన్నీ 'పంచాయతీ' నగరాకు సన్నాహాలుగా కనబడుతున్నాయి. ఈ యేడాది జనవరితో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల పదవీకాలం పూర్తయిన సంగతి విదితమే. అప్పటి నుంచి.. అంటే దాదాపు పది నెలల నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. ఈ క్రమంలో కుల గణన చేపట్టిన వెంటనే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్, ఆయన మంత్రివర్గ సహచరులు చెబుతూ వచ్చారు. ఇప్పుడు ఆ ప్రక్రియ ప్రారంభం కాబోతోంది. మరోవైపు పంచాయతీ ఎలక్షన్లు నిర్వహించకపోవటం వల్ల నిబంధనల ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన రూ.1,800 కోట్లను విడుదల చేయకుండా కేంద్రం నిలిపేసింది. సత్వరమే ఎన్నికలను నిర్వహించటం ద్వారా ఆ నిధులను రాబట్టుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశముందని ఉన్నతాధికారులు తెలిపారు.



మరోవైపు రాష్ట్రంలో కుల గణన పూర్తయితే...ఆ లెక్కల ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తారా? లేదా? అన్నది వేచి చూడాలి. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కలిపి సుమారుగా 80 శాతానికి పైగా ఉన్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ కుల గణనను చేపట్టి, ఆ ప్రకారంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేస్తుందా? లేదా? అన్నది కూడా పెద్ద ప్రశ్నే. ఒకవేళ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం వాటిని అమలు చేయాల్సి వస్తే, 80 శాతం మేర అమలు చేయాలి. కానీ ఏ అంశంలోనైనా 50 శాతానికి మించి రిజర్వేషన్లను అమలు చేయకూడదంటూ కోర్టులు తీర్పులిచ్చాయి. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఎలా ముందుకెళుతుందనేది వేచి ...13లో

రూ. 24 కోట్ల ఖరీదైన వజ్రాలు, నగలు సీజ్

మహా ఎన్నికల్లో ఓటరుపై పార్టీల గాలం



ముంబై : మహారాష్ట్ర ఎన్నికలకు కౌంట్‌డౌన్ షురూ అయ్యింది. 20వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టడానికి మందు, మనీతో పాటు కోట్లు విలువ చేసే అభరణాలను గుట్టుచప్పుడు కాకుండా పార్టీలు దింపుతున్నాయి. మరోవైపు రాష్ట్రంలోకి అక్రమంగా ప్రవహించే డబ్బు ప్రవాహాన్ని అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తాజాగా రూ. 24 కోట్లు వజ్రాలు, బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు పట్టుకున్నారు. అహల్యానగర్ జిల్లాలో ఉన్న సుపా టోల్‌ప్లాజా వద్ద పోలీసులు, ఈసీ అధికారులు ఓ కారును ...13లో

క్యూబాపై ఆంక్షలు తొలగించాల్సిందే

187 దేశాల మెజారిటీతో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం

- వ్యతిరేకించిన అమెరికా, ఇజ్రాయిల్
- ఆంక్షల వల్ల క్యూబా ప్రగతిపై ప్రతికూల ప్రభావం

న్యూయార్క్ : క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, ద్రవ్య ఆంక్షలకు ఇక స్వస్తి చెప్పాల్సిన అవసరం నెలకొందని పేర్కొంటూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అక్టోబరు 30న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 187 దేశాలు ఈ తీర్మానానికి మద్దతునిచ్చాయి. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు వ్యతిరేకంగా ఓటు చేయగా, మాల్డోవా గైర్హాజరైంది. మిగిలిన దేశాలన్నీ క్యూబాకు అనుకూలంగా ఓటు వేశాయి.

1991 నుండి ప్రతీ సంవత్సరం ఇదే తీర్మానం అత్యధిక మెజారిటీతో ఆమోదం పొందుతూ వస్తూనే వుంది. కోవిడ్ వల్ల 2020లో మాత్రమే ఓటింగ్ జరగలేదు. 20ఏళ్ళకు పైగా ఇజ్రాయిల్, అమెరికాలు మాత్రమే తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేస్తున్నాయి. ప్రతి ఏటా ఒకటి రెండు దేశాలు గైర్హాజరవుతునే వుంటాయి.

జనరల్ అసెంబ్లీలో ప్రతినిధులనుద్దేశించి క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రొడ్రిగజ్ మాట్లాడారు. అమెరికా అమలు చేస్తున్న ఆర్థిక ఆంక్షల వల్ల క్యూబాకు అత్యంత కీలకమైనటువంటి ఉత్పత్తుల రవాణా ఎలా నిలిచిపోతోందో ఆయన వివరించారు. అంతర్జాతీయ ఆర్థిక వనరులు అందుబాటులోకి రాకుండా పోతున్నాయన్నారు. ఉత్పత్తులు, ఆర్థిక వనరుల కొరత కారణంగా క్యూబన్ల జీవితాలకు సంబంధించిన ప్రతీ అంశమూ దెబ్బతింటోందని చెప్పారు. ఈ ఆంక్షల వల్ల జరుగుతున్న ప్రతికూల ప్రభావాలపై క్యూబా విదేశాంగ శాఖ సెప్టెంబరు 12న సమగ్ర సమీక్ష ఇచ్చింది.



అయితే ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఓటింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత వుంది. క్యూబాను తీవ్రంగా నష్టపరిచిన, క్యూబావ్యాప్తంగా అనేక రోజుల పాటు విద్యుత్ సంక్షోభానికి కారణమైన హరికేన్ ఆస్కార్ వచ్చిన వెంటనే ఈ ఓటింగ్ జరిగింది. విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి చమురు లేక దేశం చీకటిలో మగ్గిపోయింది. పెట్రోలియం ఉత్పత్తుల రవాణాపై ఆంక్షలు అమల్లో వున్నాయి. అలాగే అంతర్జాతీయ నిధులు కూడా చాలా పరిమితంగానే వస్తున్నాయి. ఈ కారణాలతో విద్యుత్ సంక్షోభం నెలకొంది. తాజాగా క్యూబన్లకు, ప్రభుత్వానికి అసాధారణమైన కష్ట సమయం నెలకొంది. రోజువారీ అవసరాలకు కావాల్సిన మౌలిక సరఫరాలు, సామాగ్రి అందుబాటులో వుండడం లేదు. డబ్బులు కొరతగానే వుంది. పైగా ద్రవ్యోల్బణం కూడా ఎక్కువగానే వుంది. దీనికి తోడు పర్యాటకం కూడా క్షీణించింది. విదేశీ కరెన్సీ ...13లో

జీపీ లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు బంద్ చేయొద్దు

- ట్విట్టర్‌లో మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హెచ్ఎమ్‌డీఏ పరిధిలోని గ్రామ పంచాయతీ (జీపీ) లే అవుట్లలో రిజిస్ట్రేషన్లు బంద్ చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారంనాడాయన ట్విట్టర్‌లో పోస్టు పెట్టారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టింది చాలదన్నట్టు, ఇప్పుడు జీపీ లే అవుట్లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నారని పేర్కొన్నారు. బిల్డర్ల నుంచి చదరపు అడుగుకు, పేద, మధ్యతరగతి ప్రజల నుంచి చదరపు గజానికి వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు.

బ్రీత్ అనలైజర్ చట్టాన్ని అమలు చేయండి

- టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులు మద్యం సేవించారా, లేదా అని బ్రీత్ అనలైజర్‌తో పరీక్ష చేసినపుడు మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 185 ప్రకారం చర్యలు తీసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. పై చట్టం ప్రకారం 30 మిల్లీ గ్రాములు (ఎమ్‌జీ) లేదా వంద మిల్లీలీటర్లు (ఎమ్‌ఎల్) దాటిన కేసుల్లో మాత్రమే పనిష్మెంట్ ఇవ్వాలని తెలిపారు. అందుకు భిన్నంగా ఒక ఎమ్‌జీ వచ్చినా సస్పెండ్ చేసే విధానాన్ని విడనాడాలని విజ్ఞప్తి చేశారు. 2015లో లా డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన సర్క్యులర్‌ను సవరించి ఉద్యోగ భద్రత కల్పించాలని శనివారం ఆర్టీసీ చైర్మెన్ వీసీ సజ్జనార్, జాయింట్ డైరెక్టర్, సీనియర్ లా ఆఫీసర్‌కు వినతిపత్రాలు ఇచ్చినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు తెలిపారు. హెూమియో మాత్రలు వాడిన వారిని పరీక్ష చేయగా 350-550 ఎమ్‌జీ/100 ఎమ్‌ఎల్ వచ్చినట్లే, మెంతోప్లస్, జర్దాపాన్, పాన్‌పరాగ్, మింట్, పిప్పర్‌మెంట్, దగ్గుమందు తాగిన వారిని పరీక్ష చేయగా 4 ఎమ్‌జీ నుంచి 12 ఎమ్‌జీ వరకు వచ్చినట్టు గమనించారని తెలిపారు. ప్రయివేటు ఆపరేటర్లు కూడా బస్సులు నడుపుతున్నారనీ, వారికి ఇలాంటి పరీక్షలు ఏమీ లేవని వివరించారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

- అరుణాచలం, పంచారామాలకు ప్రత్యేక ప్యాకేజీలు : టీజీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రస్తుత కార్తీక మాసంలో ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నా మన్నారు. ఆర్టీసీ పనితీరు, కార్తీకమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకం తదితర అంశాలపై హైదరాబాద్ బస్‌భవన్ నుంచి శనివారంనాడాయన వర్చువల్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందనీ, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని వివరించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను tgsrtcbus.in వెబ్‌సైట్‌లో చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించారు.

శైవక్షేత్రాల్లో కార్తీక దీపోత్సవాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాల్లో ఈనెల రెండు నుంచి డిసెంబర్ ఒకటో తేదీ కార్తీకమాస దీపోత్సవ వేడుకలు నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్తర్వులు విడుదల చేశారు. దేవాలయాల్లో ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవాల్లో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా ఇవ్వాలని తెలిపారు.

లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పీఏనంటూ అధికారులను టార్గెట్ చేసుకుని సీడీపీఓ కార్యాలయానికే కాకుండా..మెదక్, హుజూర్‌నగర్ ఐసీడీఎస్ పరిధిలోని మరికొంత మందిని వేధిస్తున్నాడని తెలిపారు. సూపర్‌వైజర్ల నెంబర్లు, బయోడేటాను సేకరించి ఈ చర్యలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి ఆకతాయి చర్య వల్ల బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే అతన్ని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

బాలల్లో మార్పుకోసం ఉద్యమం

- పిల్లల్లో నైతికత పెంచాలి
- టీవీ, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయే దుస్థితి పెరిగింది
- తల్లిదండ్రుల బిజీ జీవితమే ఇందుకు కారణం : విశ్రాంత ఐఏఎస్ కెవీ రమణా చారి, గీత రచయిత సుద్దాల
- బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బాలోత్సవాలను ఈ నెల22,23 తేదీల్లో నిర్వహించనున్నట్టు తెలంగాణ బాలోత్సవ ప్రధాన కార్యదర్శి ఎస్ సోమయ్య తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి, జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, భారత్ విద్యాసంస్థల చైర్మెన్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు, ఆహ్వాన సంఘం కోశాధికారి జి బుచ్చిరెడ్డి, ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్, తెలంగాణ బాలోత్సవ ఉపాధ్యక్షురాలు కె సుజావతి, కవి, రచయిత రూపారుక్మిణి, నృత్యగురువు ఇందిరాపరాశరం, నాటకగురువు కె శాంతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ " సమాజం అత్యంత వేగంగా ముందుకు పోతున్నది. ఈ సమయంలో బాలల మస్తిష్కంలో నాటుకుపోతున్న భావాలేంటి?. అవి సమాజ అభివృద్ధికి దోహదపడ్తాయా? లేదా? చివరికి వారి జీవితాలైనా ఆనందమయంగా ఉంటాయా? లేదా?" అనే విషయాన్ని ఆలోచిస్తే..ఆందోళనగా ఉందన్నారు. తమ జీవన విధానంలో భాగంగా తల్లిదండ్రులు బిజీగా ఉంటున్నారని చెప్పారు. దీంతో పిల్లలను తగిన విధంగా పట్టించుకోవటం లేదనీ, వారి ఆలనా పాలన అనేది ఆయాలు, క్రచ్‌లు తదితర పిల్లల సంరక్షణా కేంద్రాలకు వదిలేస్తున్నారని చెప్పారు. ఇది ఒక కొత్త ట్రెండ్‌గా మారుతుందన్నారు. ఇలాంటి సమయంలో బాలోత్సవం నిర్వాహకులు చేసే కృషి చాలా పవిత్రమైందని అభినందిం చారు. మేము బాగుంటే సరిపోదు..అందరూ బాగుండా లనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించటం ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమన్నారు. టీవీ, సెల్‌ఫోన్లకు అతుక్కు పోయి, వయస్సుతో నిమిత్తం లేకుండా నిరంతరాయంగా ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తున్న బాలల భవిష్యత్తును తలుచుకుంటేనే ఆందోళన గా ఉందన్నారు. భావి భారత పౌరులుగా తయారు కావాల్సిన విద్యార్థులు చెడు మార్గాల వైపు ఎక్కువగా ఆకర్షితులవు తున్నారని చెప్పారు. వారిని చిన్న వయస్సులోనే సరైన మార్గం వైపు తీసుకుపోవాలన్నారు. ఇది బాధ్యతతో కూడిన వ్యవహారమని సూచించారు. ఇది ఒక్క రోజుతో జరిగే పని కూడా కాదనీ, నిరంతరాయంగా జరగాల్సిన ప్రక్రియ అని సూచించారు. వీలైనంత మేరకు వారిలో నైతిక విలువలను పెంపొందించా లన్నారు. సమాజం పట్ల బాధ్యతగా ఆలోచిం చటం, క్రమశిక్షణతో మెలగటం అల వాటు చేయాలన్నారు. శారీరక మానసిక వికాసానికి ఈ ఉత్సవాలు తోడ్పడాలని సూచిం చారు. బాలల్లో మార్పు కోసం ఒక ఉద్యమం సాగాలని ఆకాంక్షిం చారు.

అందు కోసం జరిగే బాలోత్సవ కార్యక్రమాల్లో 'నేను సైతం మీ అడుగులో అడుగు వేస్తానని' హామీ ఇచ్చారు. అశోక్ తేజ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బాల బాలిక ల్లో తిరోగమన భావాలు విస్తరించే అవకాశం ఎక్కువగా ఉందని చెప్పారు. దానికి ప్రత్యామ్నా యంగా వారిలో సమాజం పట్ల గౌరవం, మర్యాద, బాధ్యత పెంచే విధంగా తీర్చి దిద్దాల్సిన అవసరముందని చెప్పారు. ఏమిటి? అనే ప్రశ్నను రేకెత్తించే లక్ష్యంతో బాలోత్సవం పనిచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు

- సీడ్స్ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తీసుకొస్తాం : రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ సుంకేట అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో శనివారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత శీతాకాలం సాగులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శనగ పంట పండించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్త కొత్త ఆకర్షణీయ ప్యాకెట్లలో విత్తనాలు, వ్యాపారుల మోసపూరిత మాటలతో రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. గతంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. దీంతోపాటు సీడ్స్ కార్పొరేషన్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. రానున్న రోజుల్లోనూ రైతులకు ఎలాంటి నష్టమూ మంచి దిగుబడి ఇచ్చే అన్ని రకాల విత్తనాలను కార్పొరేషన్ ద్వారానే అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంస్థను మళ్లీ యథా స్థానంలోకి తీసుకొచ్చేందుకు సహకార సొసైటీల ద్వారా సీఓలు, డీఈఓలతో సమావేశం నిర్వహించామన్నారు. గడిచిన పదేండ్లలో తెలంగాణ ప్రభుత్వ రంగ విత్తనాభివృద్ధి సంస్థ గుర్తింపును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి సంస్థకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. శనగ పంట సాగులో రైతులు నష్టపోకుండా నాణ్యమైన విత్తనాలను అందించి ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వంలో వ్యాపారుల మాయలో పడి నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం రాని పరిస్థితిని గుర్తించామన్నారు.

ఆ పరిస్థితి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సహకార సంఘాల చైర్మెన్‌లు, అధికారులు చూసుకుం టారన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, డీసీఓ బి.మోహన్, ఏడీసీసీబీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, ఏడీఓ శ్రీధర్‌స్వామి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నవీనకళ, డీటీ ఆత్మారాం, హారతి, రజినీకాంత్, సంతోష్ పాల్గొన్నారు.

వక్ఫ్ భూములతో మజ్లిస్ భూదందా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ ద్రోహుల పార్టీ (బీఆర్ఎస్)తో దేశద్రోహపార్టీ (ఎంఐఎం) తెగదెంపులకు సిద్ధమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఒవైసీ బ్రదర్స్‌కు దేవాలయ భూములు, వక్ఫ్ భూములకు తేడా తెలీదని ఎద్దేవా చేశారు. వక్ఫ్ భూములతో ఆపార్టీ దందాలు చేస్తుందన్నారు. దేశాన్ని దోచుకుంటున్న నకిలీ గాంధీ వారసుల పార్టీ(కాంగ్రెస్)తో అంటకాగేందుకు ఎంఐఎం తంటాలు పడుతున్నదని ఆరోపించారు.

మానవాళి సంక్షేమానికి సైన్స్ ఉపయోగపడాలి

వరంగల్ నిట్ అధ్యాపకులు ప్రొఫెసర్ రామచంద్రయ్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మానవాళి సంక్షేమానికి సైన్స్ ఉపయోగపడాలని వరంగల్ నిట్ రసాయన శాస్త్ర అధ్యాపకులు ప్రొఫెసర్ ఏ రామచంద్రయ్య అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మంచీ చెడూ రెండు ఉన్నాయని చెప్పారు. పాముల విషం కూడా ప్రొటీన్‌లేనని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "2024 నోబెల్ బహుమతి పొందిన రసాయన శాస్త్రజ్ఞులు ప్రొటీన్‌కు సంబంధించి ఏమి కనుగొన్నారు' అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. దీనికి ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రొటీన్ స్ట్రక్చర్ కరోనా స్ట్రక్చర్‌కు దగ్గరగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని చెప్పారు. ప్లాస్టిక్‌ను కాలుష్యం కాకుండా చేసే అవకాశమూ ఉందన్నారు. ప్రజాసంక్షేమానికి సైన్స్‌ను వాడుకోవాలని తెలిపారు. సైన్స్ మంచితోపాటూ చేడూ చేస్తుందని శాస్త్రవేత్తల అభిప్రాయమని వివరించారు. వందల ఏండ్లుగా ప్రొటీన్లను తయారుచేస్తున్నారని గుర్తు చేశారు. ప్రకృతి ద్వారానే జీవం ఆవిష్కృతం జరిగిందన్నారు. అనేక అంశాల్లో పరిశోధనలు చేసే వారందరికీ నోబెల్ బహుమతులు ఇచ్చారనీ, కమ్యూనిస్టు శాస్త్రవేత్త జేడీ ధర్నార్‌కు ఇవ్వలేదని వాఖ్యానించారు. డీఎన్‌ఏలోని జీన్సే ప్రొటీన్లు అని శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు చెబుతున్నారని వివరించారు. శరీరంలోని కార్యకలాపాలకు ప్రొటీన్లు చాలా ముఖ్యమని చెప్పారు. పప్పు ధాన్యాలు, గుడ్లు, పాలు, విత్తనాలు, శెనగలు, కందిపప్పు ఇలా అనేక పదారాల్లో ప్రొటీన్లు ఉంటాయని గుర్తు చేశారు. వీటిపై పెద్దపెద్ద సంస్థలు పరిశోధనలు చేశాయన్నారు. ప్రొటీన్ల కదలికలపై అధ్యయనాలు జరుగుతు న్నాయని చెప్పారు. ప్రయోగశాలల్లోనూ వీటిని తయారు చేయడానికి అవకాశముందన్నారు. కొత్తగా ప్రొటీన్లను సృష్టించారని చెప్పారు.

త్వరలో ఇందిరా మహిళా శక్తి వారోత్సవాలు

- మంత్రి సీతక్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో చేర్చేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరా మహిళా శక్తి పథకానికి సంబంధించి వారోత్సవాలు చేస్తున్నామన్నారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇప్పించేలా గ్రామ గ్రామాన బ్యాంకర్లతో సదస్సులు నిర్వహించాలని సూచించారు. సచివాలయంలో శనివారం డీఆర్డీఓలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డీ లోకేష్‌కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, పీఆర్ అండ్ ఆర్‌డీ కమీషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమీషనర్ బీ. షఫిఉల్లా తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వచ్చే ఐదునెలల్లో చేపట్టాల్సిన పనులపై జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేసారు. దీనికోసం రూ. 1372 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు.

ఫారమ్ నం.యుఆర్‌సి.2

అధ్యాయం XXI (కంపెనీల చట్టం.2013 యొక్క సెక్షన్ 374(B) ప్రకారం మరియు కంపెనీల నియమం 4(1) ప్రకారం (2014 కంపెనీలకు ఆథరైజ్ చేయబడింది) అధ్యాయం 1లో భాగంగా నమోదు గురించి నోటీసు

1. సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది కోపనీస్ చట్టం, 2013, తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో భారతీయ భాగస్వామ్య చట్టం 1932లోని సెక్షన్ 58(1) కింద అనసోల్ కన్సల్టెన్సీని రిజిస్టర్ చేయవచ్చని, హైదరాబాద్‌లోని సంస్థల రిజిస్ట్రార్‌కి దరఖాస్తు చేయబడింది. మేము మా భాగస్వామ్య సంస్థను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాము, అది అనసోల్ కన్సల్టెన్సీ నుండి అనసోల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా క్రింద ఇవ్వబడింది.
2. సంస్థ యొక్క ప్రధాన వస్తువులు: సాఫ్ట్‌వేర్ సేవల వ్యాపారాన్ని కొనసాగించడానికి.
3. ప్రతిపాదిత కంపెనీకి సంబంధించిన ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ యొక్క కాపీని ఇల్లు సంఖ్య 8-116/5 ఎన్జీఆర్ నగర్‌లో ఉన్న కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు, స్వర్ణ కంచి ఎదురుగా, ఎల్ బి నగర్, సరూర్‌నగర్, మండలం, రంగారెడ్డి జిల్లా-తూర్పు, తెలంగాణ, 500074, భారతదేశం.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని ఫర్మ్, సరూర్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ-500035లో రిజిస్ట్రార్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని నోటీసు ఇవ్వబడింది. ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి ఒక కాపీ.

తేదీ: 25/09/2024
ప్రదేశం: హైదరాబాద్

అనసోల్ కన్సల్టెన్సీ కోసం
అనంతుల వరుణ్ కుమార్
భాగస్వామి

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఉప్పల్ సర్కిల్-2, ఉప్పల్, హైదరాబాద్ ఇ-మెయిల్ : eec2.ghmc@gmail.com

కొటేషన్ నోటీసు

కొటేషన్ ప్రకటన నెం. 03/E/EE/UPL/GHMC/2024-25, తేది : 01-11-2024

అర్హతగల ఫర్మ్‌ల నుంచి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నాం, ఏవైతే క్రింద సంతకం చేసినవారికి 05-11-2024 సా.03:00 గం. వరకు లేదా ముందుగా అందించాలి. మరియు అవి అదే రోజున సా.4:00 గం.కు తెరువబడును. ఇతర వివరాలను కార్యాలయ వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి పొందవచ్చును.

క్రసం	ఐటెమ్స్ వివరణ	పరిమాణం	యూనిట్	మొత్తం
1	సీ-సా 4 సీటర్, సైడ్‌ను ఫైబర్ షీట్‌తో తయారు చేయాలి మరియు 2 కోణాల మధ్య అమర్చాలి 40×40×5 మి.మీ. మరియు షీట్ యొక్క రెండు వైపులా బీలు కొట్టాలి, మరియు బీలపై ఎంఎస్ ఫ్లాట్ 25×3 మి.మీ. వెల్డ్ చేయాలి, మరియు రెండు కోణాల చివరలపై 30 మి.మీ. వ్యాసం గల ఎంఎస్ పైప్ వెల్డ్ చేయాలి, సైడ్ యొక్క శిఖరాగ్రంపై ఫైబర్ షీట్‌తో వెల్డ్ చేసిన ఒక ప్లాట్‌ఫామ్ 35x35x6 మి.మీ. ఎంఎస్ యాంగిల్ ఫ్రేమ్‌కు అమర్చాలి, వెనకవైపు 30 మి.మీ. వ్యాసం గల పైపుతో తయారైన ఒక నిచ్చెనను బిగించాలి మరియు 25 మి.మీ.వ్యాసం గల పైపుతో మెట్లు చేయాలి. ఒక కోట్ రెడ్-ఆక్సైడ్, 3 రంగుల రెండు కోట్‌ల ఎనామెల్ పెయింట్ మాత్రమే..అన్ని వస్తువుల యొక్క ఖర్చు మరియు రవాణా, శ్రామికుల చార్జీలు, వగైరాతో కలిపి..పని పూర్తయిన ఐటెం కొరకు మొత్తం.	1	ప్రతిఒక్క	
2	తయారీ సరఫరా మరియు 2 సీట్ల యొక్క ఫిక్సింగ్, 25 మి.మీ. మందం గల చెక్క పలకతో తయారు చేయాలి మరియు 50 మి.మీ. ఓ.డి యొక్క రెండు చివరల బిగించాలి, 2 మి.మీ. పైపు పొడవు 7, బోల్టులు & నట్లతో మరియు సమాంతర పైపు 7' పొడవుపై రెండింటిని బిగించాలి మరియు 60 మి.మీ. ఓ.డి. 3 మి.మీ. "యు" రూపం(టివర్స్) క్లాంపులతో. ఒక కోట్ రెడ్-ఆక్సైడ్ మరియు ఎనామెల్ పెయింట్ మాత్రమే. ఒక కోట్ రెడ్-ఆక్సైడ్, 3 రంగుల రెండు కోట్‌లు ఎనామెల్ పెయింట్..అన్ని వస్తువుల యొక్క ఖర్చు మరియు రవాణా, శ్రామికుల చార్జీలు, వగైరాతో కలిపి..పని పూర్తయిన ఐటెం కొరకు మొత్తం.	1	ప్రతిఒక్క	
3	తయారీ సరఫరా మరియు స్వింగ్ యొక్క ఫిక్సింగ్, టూ సీటర్ ఎం.ఎస్ పైపుతో, సమాంతరంగా 60ఓ.డి. 14 జి పైపు 10 అడుగుల వెడల్పు ఎం.ఎస్ పైపు 4 కాళ్లు 50 ఓ.డి. 14 జి, 6 మి.మీ. చైన్లు క్లాంపులతో, 2 చెక్క సీట్లు. ఒక కోట్ రెడ్-ఆక్సైడ్ మరియు మూడు రంగుల పెయింటింగ్..అన్ని వస్తువుల యొక్క ఖర్చు మరియు రవాణా, శ్రామికుల చార్జీలు, వగైరాతో కలిపి..పని పూర్తయిన ఐటెం కొరకు మొత్తం.	1	ప్రతిఒక్క	
4	తయారీ సరఫరా మరియు మెర్రీ-గో-రౌండ్ యొక్క ఫిక్సింగ్, సిక్స్ సీటర్ ఫైబర్ సీట్లతో, ప్రధానమైన మధ్య పైపు ఎం.ఎస్ పైపుతో తయారీ, 70 మి.మీ. వ్యాసం 5 అడుగుల పొడవు, పైపు శిఖరాన 30 మి.మీ. ఓ.డి. 14జి పైపు షార్ట్ 2 బ్యారల్‌తో ఫిట్ చేయాలి, ఒకటి 5' వ్యాసం గల రింగ్ 30 మి.మీ. వ్యాసం పైపుతో తయారైనవి, మరియు 600 "ఎస్" టైప్ పైపు 25 మి.మీ. వ్యాసం 14జితో యూనిట్‌ను శిఖరాగ్రాన వెల్డ్ చేయాలి, క్రింది చివర వెల్డ్ చేయాలి 6' వ్యాసం మరియు 600 కూర్చునే సీట్లు ఫైబర్ షీట్‌తో తయారైనవి, "ఎస్" టైప్ పైపు యొక్క క్రింది భాగాన ఫిక్స్ చేయాలి, పై సీటు వెల్డింగ్. ఒక కోట్ రెడ్-ఆక్సైడ్ మరియు మూడు రంగుల ఎనామెల్ పెయింట్ మాత్రమే..అన్ని వస్తువుల యొక్క ఖర్చు మరియు రవాణా, శ్రామికుల చార్జీలు, వగైరాతో కలిపి..పని పూర్తయిన ఐటెం కొరకు మొత్తం.	1	ప్రతిఒక్క	
5	తయారీ సరఫరా మరియు మంకీ క్లైంబర్ యొక్క ఫిక్సింగ్..అన్ని వస్తువుల యొక్క ఖర్చు మరియు రవాణా, శ్రామికుల చార్జీలు, వగైరాతో కలిపి..పని పూర్తయిన ఐటెం కొరకు మొత్తం.	1	ప్రతిఒక్క	

షరతులు : 1.కొటేషన్లను 05-11-2024 సా.03:00 గం. వరకు లేదా ముందుగా అందించాలి. మరియు అవి అదే రోజున సా.4:00 గం.కు తెరువబడును, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో, ఉప్పల్ సర్కిల్-2, జిహెచ్ఎంసి. 2. ఎలాంటి కారణం చెప్పకుండానే కొటేషన్లను రద్దు చేసే అధికారాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ కలిగియున్నారు. 3. ఐటెంల యొక్క పూర్తి వివరాల కొరకు దయచేసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఉప్పల్ సర్కిల్, జిహెచ్ఎంసిలో సంప్రదించగలరు.

సంబంధిత అధికారి చిరునామా :
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-2, జిహెచ్ఎంసి, హైదరాబాద్

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-2, జిహెచ్ఎంసి.

DIPR R.O.No.6112-PP/CL/ADVT/1/2024-25, Dt:02.11.2024

ZEN TECHNOLOGIES LIMITED
being there...
Regd. Office : B -42 Industrial Estate, Sanathnagar, Hyderabad - 500 018, Telangana, India.
E-mail: cosec@zentechnologies.com, Phone No: +91 40 23813281
CIN:L72200TG1993PLC015939

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం 30.09.2024	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2023	ముగిసిన త్రైమాసికం 30.09.2024	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024	ముగిసిన త్రైమాసికం 30.09.2023
	ఆడిట్-చేయనివి	ఆడిట్-చేయనివి	ఆడిట్-చేయనివి	ఆడిట్-చేయనివి	ఆడిట్-చేయనివి	ఆడిట్-చేయనివి
ఆపరేషన్ల నుండి మొత్తం రెవెన్యూ	24,168.79	49,564.45	6,403.45	24,184.37	49,645.93	6,650.10
కాలవ్యవధిలో నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	8,345.74	18,644.10	2,433.92	8,236.76	19,261.71	2,157.23
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	8,345.74	18,644.10	2,433.92	8,236.76	19,261.71	2,157.23
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	6,523.64	13,941.53	1,734.44	6,343.57	14,292.14	1,363.36
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం/(నష్టం) (పన్ను తరువాత)	6,514.70	13,929.85	1,734.50	6,335.36	14,281.54	1,366.93
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (రూ.1/- చొప్పున ఈక్విటీ వాటా)	902.90	902.90	840.44	902.90	902.90	840.44
రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)	1,55,564.42	1,55,564.42	37,700.83	1,55,203.98	1,55,203.98	37,153.39
వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (వార్షికం కానిది) ఎ) బేసిక్ (రూ.ల్లో)	7.56	16.42	2.08	7.26	16.42	1.83
బి) డైల్యూటెడ్ (రూ.ల్లో)	7.56	16.42	2.08	7.26	16.42	1.83

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.zentechnologies.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: www.nseindia.com మరియు www.bseindia.com నందు అందుబాటులో ఉన్నాయి.

బోర్డు తరపున మరియు కొరకు
Zen Technologies Limited
సం/-
అశోక్ అట్లూరి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN:00056050

ప్రదేశం: హైదరాబాద్
తేది: 2 నవంబర్, 2024

తెలంగాణ ప్రభుత్వం
కొంపల్లి మున్సిపాలిటీ వారి కార్యాలయం
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నెం.37/ఇ1/కెఎంసి/2024 తేది:02.11.2024

మున్సిపల్ కమీషనర్, కొంపల్లి మున్సిపాలిటి వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ క్రింద టెండరు ప్రకటన నెం.37/ఇ1/కెఎంసి/2024 తేది.02.11.2024 ఆధారంగా ఎంజిఎఫ్ ఫండ్స్ క్రింద దిగువ అభివృద్ధి పనుల కొరకు టెండరును ఆహ్వానిస్తున్నారు. పనుల వివరాలు దిగువ ఇవ్వబడినవి. 1) పనుల సంఖ్య: (4) నెం.ల పనులు, 1) పనుల మొత్తం విలువ: రూ.20.00 లక్షలు. 3) బిడ్ పత్రాల డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 02.11.2024న ఉ.11.30గం.లకు. 4) బిడ్ పత్రాల డౌన్‌లోడ్ ముగింపు తేది: 08.11.2024న సా.4.00 గం.లకు. 5) బిడ్ తెరుచు తేది: 08.11.2024న సా.4.30 గం.లకు. 6) కార్యాలయపు చిరునామా: మున్సిపల్ కమీషనర్, కొంపల్లి మున్సిపల్ వారి కార్యాలయంలో సంప్రదించండి. సెల్ నెం: 9491388409/ 7997994234.

సం/- కమీషనర్, కొంపల్లి మున్సిపాలిటి

DIPR R.O.No.6096-PP/CL/ADVT/1/2024-25, Dt 02-11-2024

ELECTIONS TO THE MANAGING COMMITTEE OF THE ADARSH COOPERATIVE URBAN BANK LTD
REGD. No: TBC - 638, JEEDIMETLA, QUTHBULLAPUR MANDAL, MEDCHAL MALKAJGIRI DIST,HYD-55.

ELECTION NOTICE
(Under Rule 22 of TCS Rules 1964(Adapted in 2016))

All the members of the bank are here by informed that, the State Cooperative Election Authority, Telangana State, Hyderabad issued Election Schedule for conduct of Election to one vacant director post under SC & ST Category on the managing committee of the Adarsh Cooperative Urban Bank Ltd., Registered Number TBC-638, Jeedimetla, Medchal -Malkajgiri District to conduct the Elections on 12-11-2024.

THE DETAILED ELECTION PROGRAMME:

Sl No.	Programme	Date	Time	Place
1.	Filing of Nominations	05-11-2024	11.00 A.M To 3.00 P.M	At the seat of the society i.e., Meeting Hall, Second Floor of the Adarsh Cooperative Urban Bank Ltd., i.e., #1-251/1, MPR Complex, Shapur, IDA, Jeedimetla, Hyderabad – 500055.
2.	Scrutiny of Nominations	06-11-2024	11.00 A.M to 01.00 P.M	
3.	Withdrawal of Nominations	06-11-2024	01.00 P.M to 5.00 P.M	
4.	Allotment of Symbols (or) which the candidates will be declared as elected in case the list of valid nominations do not exceed the total number of seats for which elections are held.	06-11-2024	After 5.00 P.M	
5.	Polling (secret ballot)	12-11-2024	9.00 A.M to 4.00 P.M	Ground Floor, Common facility Centre below the TSIIC Colony Branch of The Adarsh Cooperative Urban Bank Ltd., beside of Jeedimetla Post Office, TSIIC Colony, Hyderabad-500055
6	Counting of votes & Declaration of Results	12-11-2024	After Polling	
7	Election of Office Bearers	Within three days from the Date of Declaration of results.		

Note: The Nomination forms can be obtained from the Election Officer at the seat of the society on 05-11-2024 from 10.00 A.M onwards for further details contact the Election Officer on Phone Nos.9985437923 & 9100115723

Place: Shapurnagar, Jeedimetla,Hyderabad
Date :02.11.2024

-sd-
V.Nagalinga Chary, DR/AO
Election Officer

Note:The Members are requested to bring Photo Identity Card issued by the Society or Other proof of Photo Identity for the purpose of identification at the Polling Station.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరం ఐటీపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, ఎం/ఎస్. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మా నుండి వారు ఆర్థిక సహాయం పొందారని మేము ప్రకటిస్తున్నాం, రుణగ్రహీతలు/హామీదారులు సదరు వాయిదా తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో పలుమార్లు డిఫాల్ట్ గావింపబడినారు. అందుకుగాను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కోరికపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాలు/ఆదేశాలను అనుసరించి సదరు ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న సదరు తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులను కోరబడినది. వారు గతంలో తెలిసిన చిరునామాలపై నోటీసులు జారీచేయబడినవి. కానీ, అవి వారికి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి మరియు దానికి సంబంధించి బహిరంగ ప్రకటన రూపేనా ఇందు మూలంగా తెలియజేయబడుచున్నది. సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియామాలపై రుణగ్రహీతలు శ్రద్ధ వహించాలని ఆహ్వానిస్తున్నాం.

క్ర.సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీస్ తేది
1	1) డివిఎస్ఆర్ ప్రాజెక్ట్స్ (పి) లిమిటెడ్, దాని యొక్క మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ.దగ్గుబాటి కృష్ణ శ్రీను, తండ్రి : రంగనాయకులు చేత ప్రాతినిధ్యం వహించినది, డోర్ నెం. 301, శ్రీనివాస ప్లాజా, స్మైలైన్ డెంటల్ హాస్పిటల్ ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, రత్నదీప్ హైదరాబాద్., ఇక్కడ కూడా అందుబాటులో : డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (రుణగ్రహీత)., 2) శ్రీ.దగ్గుబాటి కృష్ణ శ్రీను, తండ్రి : రంగనాయకులు, నివాసం:-డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (హామీదారు).,3) శ్రీ.దగ్గుబాటి సీతా రామాంజనేయులు, తండ్రి : రంగనాయకులు, నివాసం:-డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (హామీదారు)., 4) శ్రీ.దగ్గుబాటి రంగబాబు, తండ్రి : దగ్గుబాటి సీతా రామాంజనేయులు, నివాసం:-డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (హామీదారు మరియు కీ.శే. శ్రీమతి దగ్గుబాటి రత్నాంబ యొక్క చట్టబద్ధ వారసుడు) ., 5) శ్రీ.దగ్గుబాటి కోటేశ్వరబాబు, తండ్రి : దగ్గుబాటి సీతా రామాంజనేయులు, నివాసం:-డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (కీ.శే. శ్రీమతి దగ్గుబాటి రత్నాంబ యొక్క చట్టబద్ధ వారసుడు మరియు హామీదారు) .,6) శ్రీమతి.దగ్గుబాటి గంగా భవానీ, భర్త: శ్రీ.దగ్గుబాటి కృష్ణ శ్రీను, తండ్రి : రంగనాయకులు, నివాసం:-డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (హామీదారు).,7) శ్రీ.దగ్గుబాటి వెంకటేశ్వరబాబు, తండ్రి : దగ్గుబాటి సీతా రామాంజనేయులు, నివాసం:-డోర్ నెం. 7-1-214, ఫ్లాట్ నెం.101, వంశీకృష్ణ అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో, దారం కారం రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్-500016 (కీ.శే. శ్రీమతి దగ్గుబాటి రత్నాంబ యొక్క చట్టబద్ధ వారసుడు) .. .. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధ వారసులు.	13-11-2013	05-10-2024
		రుణం మొత్తం	బకాయిపడ్డ మొత్తం
		Rs. 2,50,00,000/-	Rs. 14,84,75,675/-
	స్థిరాస్తి యొక్క షెడ్యూల్ : NRYNDTF1208310001- స్థిరాస్తి యొక్క వివరణ:- షెడ్యూల్ "ఎ":- షెడ్యూల్-1: ఆస్తి దగ్గుబాటి సీతా రామాంజనేయులు పేరు మీద ఉన్నది., ప్రకాశం జిల్లా, చీరాల, సబ్-రిజిస్ట్రేషన్, చీరాల మండలం, చీరాల టి.ఎస్. నెం.478/4, 478/2, 478/11 మరియు చీరాల గ్రామం, సర్వే నెంబర్లు:289/2B1, 277/3, 5,9., చీరాల పాత మున్సిపల్ వార్డు నెం.6, పాత బ్లాక్ నెం.11, చీరాల మున్సిపాలిటీ కొత్త వార్డు నెం.22, ఓడీనగర్ రోడ్, డోర్ నెం.22-6-5, అసెస్‌మెంట్ నెం. 1032010135, రాజేంద్రనగర్, (సాయి ప్యాలెస్), షెడ్యూల్ ఆస్తి సరిహద్దులు ఈ విధంగా :- తూర్పు : మున్సిపల్ రోడ్-191.8 అడుగులు, పడమర : డా॥ కె.సదానందరావు నర్సింగ్ హెూం-197.9 అడుగులు, ఉత్తరం: కె.సదానందరావు మరియు కుమారుల సైట్-100 అడుగులు, దక్షిణం: మున్సిపల్ రోడ్-91.6 అడుగులు., ఈ సరిహద్దుల పరిధిలోని విస్తీర్ణం: ఎక.0.42 సెంట్లు లేదా 2075 చ.గజాలు లేదా 1736 చ.మీటర్ల సైట్, మరియు రాజేంద్ర థియేటర్ అక్కడ నిర్మించబడినది, ఆర్‌సిసి 4332 చ.అడుగులు మరియు ఏసిసి 6180 చ.అడుగులు., టైటిల్(ఆస్తి) యజమానుల పేర్లు :- 1.శ్రీ.దగ్గుబాటి కృష్ణ శ్రీను, 2. శ్రీ. దగ్గుబాటి సీతా రామాంజనేయులు, 3. శ్రీ.దగ్గుబాటి రంగబాబు, 4. శ్రీ.దగ్గుబాటి కోటేశ్వరరావు, 5. శ్రీమతి. దగ్గుబాటి గంగాభవానీ.		

పైన చెప్పిన ఇట్టి పరిస్థితుల్లో, ఇందుమూలంగా పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైతే వర్తించునో)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& వర్తించబడు చార్జీలతోపాటు పైన పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. విఫలం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు దాని క్రింద వర్తించబడు రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తాకట్టుదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ అసెట్స్‌పై ఈ ప్రకటన తేది నుండి 60 రోజులు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసు పై పేర్కొన్న అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల్లో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గుర్తించగలరు

తేది: 02.11.2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

'సేంద్రియం' సర్వరోగ నివారిణి కాదు

ఎరువులు, క్రిమిసంహారకాల వినియోగం ఉండదు | పోషక విలువలూ ఎక్కువే

కానీ ఎల్లవేళలా సురక్షితం కావు
కలుషితం కాలేదన్న గ్యారంటీ లేదు
కొనుగోలులో జాగ్రత్తలు అవసరమన్న నిపుణులు

ఇప్పుడు ఎవరి నోట విన్నా సేంద్రియ ఆహారం గురించిన ప్రస్తావనే ఎక్కువగా వినిపిస్తోంది. సోషల్ మీడియా పుణ్యమా అని దానికి విశేష ప్రచుర్యమూ లభిస్తోంది. ఖర్చు ఎక్కువే అయినా సేంద్రియ ఆహార పదార్థాల కొనుగోలుకే మధ్య తరగతి ప్రజలు, సంపన్నులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆరోగ్య రక్షణపై అవగాహన పెరగడమే దీనికి కారణం. సేంద్రియ పంటలు అంటే ఏమిటి? రసాయనాలు, కీటక నాశనులు ఉపయోగించకకుండా పండించినవే సేంద్రియ పంటలు. వాటి ద్వారా తయారైనవే సేంద్రియ ఆహార పదార్థాలు. జన్యుపరంగా అభివృద్ధి చేసినవి సేంద్రియ పంటలు కావు. మరి ఈ ఉత్పత్తులు సురక్షితమైనవేనా లేక వ్యాపారాభివృద్ధి కోసం కంపెనీలు పన్నిన మాయాజాలమా అనేది తెలుసుకోవడం కష్టమే.

సేంద్రియం అంటే...

న్యూఢిల్లీ : ఎలాంటి క్రిమిసంహారకాలను ఉపయోగించకుండా, రసాయన ఎరువులు వేయకుండా, జన్యుపరంగా అభివృద్ధి చేయకుండా సహజసిద్ధంగా లభించే వాటిని ఉపయోగించి పండించేవే సేంద్రియ ఉత్పత్తులు. సేంద్రియ వ్యవసాయంలో భూ ఆరోగ్యం సంరక్షించ బడుతుంది. క్రిమికీటకాలను అరికట్టేందుకు సహజసిద్ధమైన పద్ధతులనే అనుసరిస్తారు. పర్యావరణ ప్రభావం తక్కువగా ఉంటుంది. ప్రకృతి వ్యవసాయం జీవ వైవిధ్యాన్ని కాపాడుతుంది.

పోషకాలు ఎక్కువే కానీ...

అయితే ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే సేంద్రియ, సహజ ఆహారాలు ఒకటి కావు. సహజ ఆహారాలన్నీ సేంద్రియ ఆహార పదార్థాలు కావు. అయితే సేంద్రియ ఆహార పదార్థాలన్నీ సహజమైనవే. సహజ ఆహార పదార్థాలు అని చెప్పడానికి సరైన నిబంధనలేవీ అమలులో లేవు. కృత్రిమ రంగు, రుచి లేనివి, నిల్వ చేయడానికి రసాయనాలు వాడని వాటిని సాధారణంగా సహజ ఆరోగ్య పదార్థాలు అంటాము. కానీ అవి జన్యుపరంగా అభివృద్ధి చేసినవి కావని, వాటిలో సింథటిక్ ఎరువులు వాడలేదని చెప్పడం కష్టం. ఇతర ఆహార పదార్థాలతో పోలిస్తే సేంద్రియ ఆహార పదార్థాలలో యాంటీఆక్సిడెంట్లు, కొన్ని విటమిన్లు, ఖనిజాలు కొంతమేర ఎక్కువగానే ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆహార పదార్థాలలో పోషకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవాలంటే భూ నాణ్యత, పంట రకం, సీజన్, నిల్వ పద్ధతులు కీలక పాత్ర పోషిస్తాయి. ఆహార పదార్థాల లేబుల్‌పై పోషక విలువలు ముద్రించి నంత మాత్రాన సరిపోదు.

ఈ జాగ్రత్తలు అవసరం

ఏదేమైనా ఇంటి బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకోవడం అవసరం. ఉత్పత్తులు సేంద్రియ మైనా కాకపోయినా పోషక విలువలు సమృద్ధిగా ఉన్నవైతే చాలు. సమతూకమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. సంప్రదాయ ఉత్పత్తులతో పోలిస్తే సేంద్రియ ఆహార ఉత్ప త్తులలో క్రిమిసంహారకాల వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ, అవి పర్యావరణానికి మేలు కలిగించి నప్పటికీ, ప్రత్యేక వ్యవసాయ పద్ధతులు పాటించి పండించి నప్పటికీ అవి ఎల్లప్పుడూ సురక్షిత మైనవని చెప్ప లేము. సంప్రదాయ పంటల ఉత్పత్తులతో పోలిస్తే వాటిలో అధిక పోషకాలు ఉంటాయనీ చెప్పలేము. సేంద్రియ ఆహార ఉత్పత్తుల లేబుల్‌పై ఉన్న విషయాలను తెలుసుకొని కొనుగోలు చేయడం మంచిదని నిపుణులు సూచించారు. అందులో చక్కెర ఏ మేరకు ఉన్నది, నిల్వ చేయడానికి ఏమైనా రసాయనాలు వాడారా అనేది చూడాలి. ఇండి యా ఆర్గానిక్, యూఎస్‌డీఏ, జైవిక్ భారత్ వంటి సంస్థలు ఇచ్చిన సర్టిఫికెట్ ఉన్నదా లేదా చూడాలి. సేంద్రియ ఉత్పత్తిని ఆరోగ్యంతో ముడిపెట్టడం సరికాదని డైటీషియన్లు స్పష్టం చేశారు. మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఆ పదార్థాలలో ఏమేమి ఉన్నాయో విధిగా తెలుసుకోవాలి.

ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించుకోవాలని అను కున్న వారికి సేంద్రియ ఆహార ఉత్పత్తులు మంచివే. కానీ అవే సర్వరోగ నివారిణి కావు. మన ఆరోగ్యానికి అవేమీ భరోసా ఇవ్వవు. సేంద్రియ ఉత్పత్తుల ఖర్చు అధికంగా ఉండడం ఆందోళన కలిగించే విషయం. ఈ ఆహార పదార్థాలు ఎక్కువ కాలం నిల్వ ఉండవు. కాబట్టి వృథా అయ్యే అవకాశం ఉంది. ఒక్క విషయం మాత్రం సుస్పష్టం. సేంద్రియ ఉత్పత్తులు ఎల్లవేళలా ఆరోగ్య కరమైనవి కావు. ప్రాసెస్ చేసిన సేంద్రియ ఉత్పత్తు లలో చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వు పదార్థాలు ఉంటాయన్న విషయాన్ని మరువకూడదు.

డైటీషియన్లు ఏమంటున్నారు?

ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే పంటను ఎలా పండించారో పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఏ సీజన్‌లో లభించే ఉత్పత్తులను ఆ సీజన్‌లో బాగా వినియోగిస్తే చాలునని డైటీషియన్లు చెబుతున్నారు. సేంద్రియ ఆహార ఉత్పత్తి అయినా, సంప్రదాయ ఉత్పత్తి అయినా కలుషితం కాలేదన్న గ్యారంటీ ఏమీ లేదని వందనా వర్మ అనే డైటీషియన్ తెలిపారు. క్రిమిసంహారకాలు లేని ఉత్పత్తులు కావాలంటే సేంద్రియ ఉత్పత్తులే మేలని అంటూ యాపిల్, టమాటా వంటి పండ్లు, కూరగాయలను తోలుతో సహా తినే వారు సేంద్రియ పంటనే ఎంచుకోవడం మంచిదని చెప్పారు.



తేడా ఏమిటి?

సంప్రదాయ ఉత్పత్తులు దూర ప్రాంతాలకు రవాణా అవుతుంటాయి. దీంతో వాటిలో తాజా దనం దెబ్బతింటుంది. అదే సేంద్రియ ఉత్పత్తులు స్థానికంగానే లభిస్తాయి. కాబట్టి అవి తాజాగా ఉంటాయి. సేంద్రియ, సంప్రదాయ ఆహార ఉత్పత్తుల మధ్య కన్పించే ప్రధాన తేడా రసాయనాల వినియోగం. సేంద్రియ వ్యవ సాయంలో వీటి వాడకం తక్కువగా ఉంటుంది. విషపూరితమైన రసాయనాలు, క్రిమిసంహారక మందులపై ఆధారపడరు. అయితే సేంద్రియ ఉత్పత్తులు త్వరగా పాడైపోతాయి. ఎందుకంటే వీటిని నిల్వ చేయడానికి ఎలాంటి రసాయనాలు ఉపయోగించరు. ఇక సేంద్రియ ఆహార ఉత్పత్తుల వ్యయం అధికంగానే ఉంటుంది. ఎందుకంటే వాటి లభ్యత తక్కువ. ముఖ్యంగా తక్కువ ఆదాయం కలిగిన వారు సేంద్రియ ఉత్పత్తుల జోలికి పోరు.

మంకీపాక్స్ దడ..

- కాంగో, ర్వాండాల్లో 50వేల మందికి వ్యాక్సినేషన్ : డబ్ల్యూహెచ్‌ఓ వెల్లడి

జెనీవా : డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ర్వాండాల్లో 50వేల మందికి పైగా ప్రజలకు మంకీ పాక్స్ (ఎంపాక్స్) వ్యాక్సినేషన్‌ను అందజేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) చీఫ్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ తెలిపారు. అమెరికా, యురోపియన్ కమిషన్ అందజేసిన విరాళాల ఫలితంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ, దాని భాగస్వామ్య పక్షాలు ఏర్పాటు చేసిన యంత్రాంగం కింద దాదాపు తొమ్మిది లక్షల వ్యాక్సిన్ డోసులను తొమ్మిది దేశాలకు కేటాయించామని ఆయన విలేకర్లకు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 60లక్షల డోసులు అందుబాటులో వుంటాయని చెప్పారు. ఈ వ్యాధి ఇప్పటికీ ఇంకా అదుపులోకి రాలేదని ఆఫ్రికన్ యూనియన్ ఆరోగ్య పర్యవేక్షణ సంస్థ గురువారమే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆయన ప్రకటన వెలువడింది. కోవిడ్ కన్నా మరింత తీవ్రమైన అంటువ్యాధి కాకుండా నివారించాలంటే ముందుగానే జాగ్రత్తపడాల్సి వుందని, ఇందుకోసం అవసరమైన వనరులను అందించాల్సిందిగా కోరింది. ఇప్పటివరకు ఆఫ్రికాలో 1100మందికి పైగా ఎంపాక్స్‌తో మరణించారు. జనవరి నుంచి 48వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. మెజారిటీ మరణాలు కాంగోలో సంభవించాయి. దీంతో గత నెలలో ఇక్కడ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను చేపట్టారు.



మంకీపాక్స్ లక్షణాలతో తిరుచ్చి ప్రభుత్వాస్పత్రిలో వ్యక్తి ఐసొలేషన్

షార్జా నుంచి వచ్చిన 32ఏండ్ల వ్యక్తి ఎంపాక్స్ లక్షణాలతో బాధపడుతుండడంతో తిరుచ్చి ప్రభుత్వా సుపత్రిలో ఐసొలేషన్ వార్డులో వుంచారు. గురువారం తెల్లవారు జామున ఎయిర్ ఇండియా విమానంలో వచ్చిన ఆ వ్యక్తి షార్జాలో ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నాడని అధికారులు తెలిపారు. స్వల్పంగానే లక్షణాలు కనిపిస్తున్నాయని, ఆ వ్యక్తి నమూ నాలను సేకరించి చెన్నైకు పరీక్షల నిమిత్తం పంపినట్లు పేర్కొన్నారు. ఇంకా ఫలితాలు రావాల్సి వుందన్నారు. అప్పటివరకు ఐసొ లేషన్‌లో వుంచుతామని తెలిపారు.

అసంబద్ధం... నిరాధారం

కెనడా ఆరోపణలపై భారత్ నిరసన
హై కమిషన్ అధికారికి సమన్లు

ఆవు పేడతో నేలపై అలికి, దానిపై రంగురంగుల ముగ్గులు వేసి,తీపి పదార్థంతో అన్నం వండిన మట్టి కుండపై దీపం వెలిగించి పూజ చేస్తారు.అనంతరం ఉరేగింపుకు తెచ్చిన బలిష్టమైన దున్నను దాని పైనుంచి దాటిస్తారు. దీంతో సదరు ఊరేగింపు ప్రారంభమైనట్లు.కవాతులో యాదవులు తమ అత్యుత్తమ దున్నలను ప్రదర్శించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారు.దున్నల శరీరాన్ని నూనెతో రుద్ది, వాటి కొమ్ములకు రంగులు వేయడం, మెడ చుట్టూ దండలు, పాదాలకు చీలమండలు (గజ్జెలు), మెడ లేదా నుదుటిపై గంటలతో, వాటి కొమ్ములపై నెమలీకలతో అలంకరిస్తారు.వివిధ ప్రాంతాల నుంచి డప్పులతో, డ్యాన్సులతో దున్న రాజులు బయలుదేరి తన చురుకుదనాన్ని,బలిష్టతను ప్రదర్శిస్తాయి.వాటిని ప్రధానంగా దాని వెనుక కాళ్లపై నిలబడేలా చేస్తారు. అందులో భాగంగా ఏ దున్నపోతైతే ఎక్కువ ఎత్తుకు తన ముందుకాళ్లను లేపుతుందో ఆ దున్నపోతుకు బహుమతి ప్రదానం చేస్తారు. ఈ మధ్య జరుగుతున్నా సదర్ ఉత్సవాలు రాజకీయ రంగు పులుముకున్నట్లు కనిపిస్తోంది.ఆధిపత్య కులాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం యాదవుల మధ్య చీలికలు తెచ్చి వారి సాంస్కృతిక పండుగలను సైతం రాజకీయ రొచ్చులోకి లాగుతున్నారనే విమర్శ వినిపిస్తోంది. యాదవులంతా ఒక్కటిగా రాజకీయాలకు అతీతంగా జాతి ఔన్నత్యాన్ని ద్విగుణీకృతం చేసే విధంగా సదరు ఉత్సవాలు నిర్వహించుకోవాలి. అన్ని కుల, మతాలను గౌరవిస్తూనే తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చాటాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉంటారు. ఐదేళ్లకోసారి విడతల వారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా లెక్కేస్తే ఒక్క ఓటర్ పై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతుందని విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతుందని, దీనివల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చినా దీన్ని ఖర్చుగా భావించరాదు. కేవలం రూ.5 వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్య కాదు.

'జమిలీ'...ప్రయోజనమెవరికీ!?



మేకిరి దామోదర్
9573666650

మన దేశంలో బ్రిటీష్ నియంతృత్వ పాలన విముక్తి కోసం పోరాడి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధించుకున్నాం. ఈ దేశంలో అనేక మతాలు, కులాలు, ప్రాంతాలు, నైసర్గికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విభిన్న పరిస్థితులు భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నాయి. ఇలాంటి స్థితిలోనూ భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పదనం. అందుకే మన దేశాన్ని "ఉపఖండం" అంటారు. ఇన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య పాలనలో బహుళ పార్టీ విధానంలో ఎనభై ఏండ్లకు చేరుకుంటున్నాం. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మనగలుగుతున్నాం. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కోసం దేశంలోని అన్ని వర్గాల, మతాల, ప్రాంతాల అభిప్రాయాలు సేకరించి "భిన్నత్వంలో ఏకత్వం" సాధించేలా పాలకులకు "రాజ్యాంగాన్ని" అందించారు. రాజ్యాంగం ప్రజల నుంచి వచ్చిందే, అది ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించింది. అణగారిన వర్గాలకు, జాతులకు, ప్రాంతాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించింది. కానీ ఇక్కడ జరగాల్సింది.. ప్రభుత్వాలు చేయాల్సిన ప్రధాన కర్తవ్యం రాజ్యాంగబద్ధ పాలన సాగించడమే. రాజ్యాంగ బద్ధంగా పాలన నిర్వహించకుండా రాజ్యాంగాన్ని మార్చాలని, ఇది విదేశీ వలస రాజ్యాంగమంటూ ఏకంగా ఎన్నికల విధానాన్ని మార్చాలని స్వార్థ నియంతృత్వ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల ఖర్చు పెరిగిపోతుందనే సాకుతో జమిలి ఎన్నికల పేరుతో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానం తేవడానికి కేంద్రం ఏకపక్షంగా నిర్ణయించింది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసి, ఆ కమిటీ నివేదిక కేంద్రానికి సమర్పించగా, దాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.



ఆ తదనంతరం పార్లమెంటులో ఆమోదించుకొని అమలుచేయ పూనుకున్నారు. ఈ జమిలీ ఎన్నికలు మన దేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగ మూలాలకు విఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ బద్ధమే కాదని! అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారితీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతఅత్వం తట్టుకోలేక స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. దీన్ని బలహీనపరచడం అప్రజాస్వామికంగా మళ్లీ స్వార్థ రాజకీయాల్లో నియంతృత్వ అధికారం బలం కోసం చేసే బలహీన ప్రయత్నమే!. దీనికి వ్యతిరేకంగా ప్రజలు నిర్బంధంగా కదలాలని, కేంద్ర ప్రభుత్వ పాలనలో గుత్తాధిపత్యం కోసం రాష్ట్రాల, స్థానిక సంస్థల స్వేచ్ఛను హరించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమే అని మేధావులంటున్నారు. అమలులో ఎట్టి పరిస్థితుల్లో మన దేశానికి తోడ్పడదు. కావున ప్రజల విశ్వాసాలను, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిరక్షించండి. నిజాయితీ, చిత్తశుద్ధి దండిగా ఉంటే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ విధానంలో మేలైన మార్పులు తెచ్చి, రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన ప్రత్యేక సంస్థల్లో అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలి. ఎన్నికలకు ముందు అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని పాలకులను "రీ కాల్" చేసేలా సవరణ తెస్తే బాగుంటుంది. ఈ దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకుండా.. సాధ్యం కాని "జమిలీ ఎన్నికల"ను ముందు పెట్టి ప్రజా సమస్యల నుండి దృష్టి మళ్లించే ప్రయత్నమే.

మన దేశంలోని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, స్థానిక సంస్థల్లోని స్థానిక ప్రభుత్వాలలో భిన్నమైన రాజకీయ పరిస్థితులు ఉంటాయి. ప్రభుత్వాల ఏర్పాటుకు అనేక సమీకరణలు ఉంటాయి. ఏదైనా రాష్ట్రంలో రెండున్నర ఏళ్లకే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన రెండున్నరేండ్లు అక్కడ ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రం పెత్తనం చేస్తుందా? అనే ప్రశ్న మొదలవుతుంది. అలాగే రాజ్యాంగ లౌకిక విలువలకు, మూలాలకు విఘాతం జరగబోతోంది. ఇందులో ప్రధానంగా దేశంలో ఐదేండ్లలో రెండుసార్లు ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించారు. అయితే దీనికోసం 15వ రాజ్యాంగ సవరణను కమిటీ ప్రతిపాదించింది. రాజ్యాంగ మార్పుకు లోక్‌సభలో రెండింట మూడొంతుల మెజార్టీ (362 మంది సభ్యులు) ఉండాలి. కానీ ఇప్పుడున్న కేంద్ర సర్కారుకు ఆ మెజార్టీ లేదు. దేశంలోని రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ 50 శాతం మద్దతు అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉంటారు. ఐదేళ్లకోసారి విడతల వారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా లెక్కేస్తే ఒక్క ఓటర్ పై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతుందని విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతుందని, దీనివల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చినా దీన్ని ఖర్చుగా భావించరాదు. కేవలం రూ.5 వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్య కాదు. ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎమ్ సీ సీ) వల్ల ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. కేవలం కొత్త పథకాల ప్రకటనలు, అమలుకు మాత్రమే వర్తిస్తుంది. రాజకీయ పార్టీలు తమకు అను కూలంగా ఎన్నికల ప్రక్రియను మార్చుకునేందుకు "ఒక దేశం-ఒకే ఎన్నిక" నినాదం ముందుకు తెస్తుందని విశ్లేషకుల అంచనా. ఐదేండ్ల లోపు రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు కూలిపోతే, ప్రత్యేక పరిస్థితిలో ఖాళీ ఏర్పడితే ఏం చేస్తారనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. గవర్నర్లు, స్పెషలాఫీసర్ల పాలనను దేశ ప్రజలు అంగీకరిస్తారా?

ఒక దేశం -ఒకే ఎన్నికలో పలు రాష్ట్రాల్లో ఏ రాజకీయ పార్టీకి మెజార్టీ రాకుంటే ప్రభుత్వాలను ఎలా ఏర్పాటు చేయాలనే పరిష్కారం లేదు. ఇప్పుడున్న విధానంలో కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసి ఉంది. దాన్ని అమలు చేస్తే చాలు. "జమిలీ ఎన్నికల నిర్వహణ" అంతిమంగా నియంతృత్వానికి దారి తీస్తుందనటంలో సందేహం లేదు. ఇది ఈ దేశ ప్రజలకు, దేశ స్వేచ్ఛ, సమన్వయ, సమాఖ్య స్ఫూర్తికి ఏ విధంగా తోడ్పడదు అని తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం భేషజాలు వీడి ఎలాంటి చర్చలు జరపకుండా నియంతృత్వ ధోరణితో అమలు చేయడం శ్రేయస్కరం కాదు. నిపుణుల, విశ్లేషకుల, మేధావుల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా.. గతంలోనే ఆగమేఘాల మీద వ్యవసాయ చట్టాలను తెచ్చి, ఆ తర్వాత ప్రజా పోరాటాలకు తట్టుకోలేక "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు" ఆ చట్టాలను వెనక్కి తీసుకున్న గుణపాఠంతోనైనా వీటిని పునః పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

5న ఖర్గే, రాహుల్ గాంధీ రాక
కులగణనపై సలహాల స్వీకరణ

- 7న అఖిల పక్ష సమావేశం
- సీఎం ఉండగా...కొత్త సీఎం అనే ప్రస్తావన ఎక్కడిది?
- మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పని చేస్తున్నారు : టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీమేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన కార్యాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. కులగణనపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ ఈనెల 5న హైదరాబాద్‌కు వస్తున్నారని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 5న బోయిన్‌పల్లి ఐడియాలజీ సెంటర్‌లో సాయంత్రం నాలుగు గంటలకు రాహుల్‌గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వేలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సీఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ శాసనసభలో బీజేపీ పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు కుర్చీనే లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందన్నారు. ప్రస్తుతం సీఎం ఉండగా కొత్త సీఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. ఈనెల 6 లేదా 7న కులగణనపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలో బీజేపీ హామీ ఇచ్చిందనీ, ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఎప్పుడూ వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. కానీ, మోడీ విమర్శలను కూడా రాహుల్‌గాంధీ పాజిటివ్‌గా తీసుకుంటారని గుర్తు చేశారు. కులగణన కోసం కనెక్టింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యేలు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారని తెలిపారు. కులగణన విషయంలో రాహుల్‌గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. వంచించిన కేసీఆర్‌ను దించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని తెలిపారు. సీఎం, మంత్రులు, పార్టీ నేతలు ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా పాలన అందిస్తున్నారని వివరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా పని చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామిక స్వేచ్ఛ, ఏ ఇతర పార్టీలోనూ లేదనీ, బీజేపీలో అంతకన్నా లేదని ఆయన తెలిపారు.

నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు 15

- ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌ను విద్యార్థులకు అందిస్తున్నదని తెలిపారు. జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం తాజాగా దరఖాస్తు చేసుకోవడంతోపాటు పునరుద్ధరణ దరఖాస్తులను ఈనెల 15 వరకు సమర్పించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. 2024 వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు తాజాగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఉత్తీర్ణులైన వారు దరఖాస్తులను పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు http://scholarship.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఇన్‌స్టిట్యూట్ నోడల్ అధికారులు (ఐఎన్‌ఓ) పరిశీలించేందుకు చివరి తేదీ ఈనెల 30 వరకు ఉందని తెలిపారు. టాప్ 20 పర్సెంటైల్ సాధించి తాత్కాలికంగా ఎంపికైన 59,355 మంది విద్యార్థుల జాబితాను tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. వారిలో జనరల్ అభ్యర్థులు 13,676 మంది, ఓబీసీలు 32,392 మంది, ఎస్సీలు 8,089 మంది, ఎస్టీలు 5,198 మంది ఉన్నారని తెలిపారు.

కులగణన విధులు ఉపాధ్యాయులందరికీ కేటాయించాలి : తపస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల ఆరో తేదీ నుంచి నిర్వహించే కులగణన విధులను ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలకు కేటాయించడాన్ని తపస్ తీవ్రంగా ఖండించింది. ఉపాధ్యాయులందరికీ కేటాయించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాలలను నడిపి మధ్యాహ్నం తర్వాత సర్వే చేయాలంటూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. కానీ ఆ సమయంలో ఇండ్లలో ప్రజలు ఎవరూ ఉండబోరనీ, పనులకు వెళ్తారని పేర్కొన్నారు. ఆ సర్వే వల్ల ఎలాంటి ప్రయోజనం లేదంటూ ఉప ముఖ్యమంత్రి భట్టికి వివరించామని గుర్తు చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఉపయోగించుకోవాలని సూచించారు. బదులుకు రెండు రోజులు సెలవులిచ్చి ఉదయం పూట మాత్రమే సర్వే చేపట్టాలని కోరారు. ఎస్జీటీలకు సర్వే బాధ్యతలు కేటాయించడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.

ఎస్జీటీలకు సర్వే అప్పగించడం వివక్ష : ఎస్జీటీయూ

కులగణన విధులను ఎస్జీటీలకే కేటాయించడం వివక్ష అని ఎస్జీటీయూ విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్జీటీల పట్ల వివక్షను విడనాడాలనీ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకూ కులగణన విధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సర్వేలో ఉపాధ్యాయులందరినీ భాగస్వామ్యం చేయాలి : టీఎస్‌పీటీఏ

కులగణన విధుల్లో ఉపాధ్యాయులందరినీ భాగస్వామ్యం చేయా లని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్జీటీలకే సర్వే విధులను కేటాయిస్తూ ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేపడతామని తెలిపారు.

నర్సింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ వేగం పెంచాలి

- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి : వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నర్సింగ్ కళాశాలల్లో తరగతుల ప్రారంభానికి ఏర్పాట్లపై మంత్రి సమీక్షించారు. తక్షణం విద్యార్థినులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో 15 మెడికల్ కళాశా లలకు అనుబంధంగా 15 నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో జనగాం, భూపాలపల్లి, కరీంనగర్, కొడంగల్, అందోల్, ఆసిఫాబాద్, మెదక్, కుత్బుల్లాపూర్, ములుగు, నారాయణపేట, నిర్మల్, రామగుండం, మహేశ్వరం, నర్సంపేట, యాదాద్రిలో నర్సింగ్ కళాశాలలున్నాయని చెప్పారు. రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రాష్ట్ర వైద్య సేవల మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండీ హేమంత్ సహదేవ్‌రావుతో కలిసి సమీక్షించారు.

లెబనాన్‌పై దాడుల్లో 52మంది మృతి

- దీటుగా జవాబు చెబుతాం : ఖమేని ఎర్ర సముద్ర తీరంలో ఇరాక్ డ్రోన్ దాడులు
- కంటి తుడుపు చర్చలేనన్న హమాస్



గాజా/ బీరుట్ : తాజాగా లెబనాన్‌పై ఇజ్రాయిల్ ఆర్మీ జరిపిన దాడుల్లో 52మంది మరణించగా, 72మంది గాయపడ్డారు. లెబనాన్‌లోని ఈశాన్య ప్రాంతంలోని గ్రామాల్లో ఇజ్రాయిల్ ముమ్మరంగా వైమానిక దాడులకు పాల్పడింది. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడింది. ఖాన్ యూనిస్ పట్టణంలో 20మంది వున్న ఇంటిపై దాడి జరగడంతో తొమ్మిది మంది మరణించారు. అమజ్ పట్టణంలో జరిగిన దాడిలో 12మంది మరణించారు. ఈశాన్య ప్రాంతంలోని 12కి పైగా గ్రామాల్లో జరిగిన పలు దాడుల్లో 31మంది చనిపోయారు. మొత్తంగా ఈ దాడుల్లోనే 52మంది మరణించారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. దాంతో కుటుంబాలకు కుటుంబాలు చేతికందిన దాన్ని పట్టుకుని భయంతో దట్టమైన ఆ పొగలు, విధ్వంసం మధ్యనే ఆ ప్రాంతాన్ని వీడి వచ్చేస్తున్నారు. ఇప్పటివరకు లెబనాన్‌పై దాడులతో దాదాపు 14లక్షల మంది నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి సంస్థలు అంచనా వేశాయి.

కంటి తుడుపు చర్చలు : హమాస్

కాల్పుల విరమణ చర్చలు కంటి తుడుపు చర్య మాత్రమేనని హమాస్ విమర్శించింది. గాజాపై దాడులు కొనసాగించేందుకు అవసరమైన సమయం కోసం ఈ చర్చల పేరుతో నెతన్యాహు తమకు కావాల్సిన సమయాన్ని తీసుకుంటున్నారని హమాస్ ప్రతినిధి సామి అబూ జుహారీ విమర్శించారు. ఇజ్రాయిల్ దురాక్రమణను నిలువరించడం, బలగాల ఉపసంహరణ, నిర్వాసితులైన పాలస్తీనియన్లను తిరిగి మాతృ దేశానికి రప్పించడం వంటి ప్రతిపాదనలేవీ కాల్పుల విరమణ ప్రతిపాదనల్లో లేవని ఆయన విమర్శించారు. పాలస్తీనియన్లకు ఎంతగానో అవసరమైన భద్రత, సుస్థిరత, స్వాంతన, పునర్నిర్మాణం వంటి అంశాలేవీ ఈ ప్రతిపాదనల్లో వుండడం లేదని హమాస్ సీనియర్ అధికారి బాసెమ్ నయీమ్ విమర్శించారు.

దీటుగా బదులిస్తాం: ఖమేనీ

తాజాగా ఇజ్రాయిల్ జరిపిన దాడికి దీటుగా బదులిస్తామనిఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమణపూర్తి దాడులు అంతకంతూ విస్తరించి, పశ్చిమాసియా ప్రాంత యుద్ధంగా దీనిని మార్చాలని అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. ఖమేని ప్రసంగ వీడియోను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. దాడి ఎప్పుడు చేసేది వెల్లడించలేదు. దక్షిణ ఇజ్రాయిల్‌లో ఎర్ర సముద్రం తీరంలో ఇలట్ రిసార్ట్‌పై నాలుగు డ్రోన్ దాడులు జరిపినట్లు ఇరాక్‌లోని సంకీర్ణ గ్రూపులు ప్రకటించాయి. కీలకమైన లక్ష్యాలపైనే దాడి చేసినట్లు పేర్కొన్నాయి.

గాజా దాడుల్లో 20మంది మృతి ఉత్తర గాజాలో చిక్కుకున్న 4వేల మంది గర్భిణులు

గాజాలో శనివారం తెల్లవారుజాము నుండి జరిగిన దాడుల్లో 20మంది మరణించారు. దాడుల తర్వాత విధ్వంసం చాలా తీవ్రంగా వుందని అక్కడి మీడియా బృందాలు పేర్కొన్నాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో 20మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. మరోపక్క ఉత్తర గాజా దిగ్బంధనం ఇప్పటికి గత నాలుగు వారాలుగా కొనసాగుతోంది. దాదాపు నాలుగు వేల మంది గర్భిణులు ఆ ప్రాంతంలో చిక్కుకుపో యారని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి (యుఎన్‌ఎఫ్‌పిఎ) పేర్కొంది.

మూసీ ప్రక్షాళన తప్పక చేయాల్సిందే

- ఓట్ల కోసమే బీజేపీ నార్త్, సౌత్ విభేదాలు : ఢిల్లీలో మీడియాతో సీపీఐ జాతీయ కార్యాదర్శి నారాయణ



> ఈ ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే వాళ్లు.. హైదరాబాద్ ద్రోహులే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మూసీ ప్రక్షాళనను ఎవరు అడ్డుకున్నా.. వాళ్లు హైదరాబాద్‌కు ద్రోహం చేసిన వాళ్లే అవుతారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. సిటీలోని ఫిరంగి నాలా ఆక్రమణలను ఖాళీ చేయించాలని, మూసీ ప్రక్షాళన చేపట్టాలని తాను ముందు నుంచి డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేకంగా మూసీ ప్రక్షాళన చేయాలని తాను పార్టీ సెక్రెటరీగా పాదయాత్ర కూడా చేసినట్టు చెప్పారు. ఇప్పుడు కూడా తాను, పార్టీ అదే మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. అయితే మూసీ విషయంలో బీజేపీ లోనే ద్వంద వైఖరి ఉందని తెలిపారు. ఒక వర్గం మూసీ ప్రక్షాళనను స్వాగతిస్తుంటే.. మరో వర్గం విమర్శిస్తున్నాయని చెప్పారు. ఇక బీఆర్ఎస్ ఈ విషయంలో అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. శనివారం ఢిల్లీలోని సీపీఐ కార్యాలయం అజయ్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ ప్రక్షాళన తప్పక చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. అయితే ఏ ఒక్క బాధితుడికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలనేది తమ ప్రతిపాదనన్నారు. ప్రపంచంలోని పలు ప్రముఖ దేశాలలోని సిటీలతో పాటు ఏపీలోని తెనాలిలో ఊరి మధ్య నుంచి అందమైన కాలువ వెళ్తు ందన్నారు. అలాంటి మంచి కాలువలు ఉండాలి కానీ, మూసీలాంటి మురికి కాలువలు కాదన్నారు. హైదరాబాద్‌కు రైల్లో వెళ్లే ప్రయాణికులు మూసీ కంపు వాసన రాగానే సిటీ వచ్చిందనే గుర్తించే వరెస్ట్ స్థితి ఉందన్నారు. మూసీ ఎఫ్టీఎల్ విషయంలో ప్రభుత్వం రాజీ పడకూడదన్నారు. ఫస్ట్ మూసీ రివర్ డెవలప్మెంట్ పై ఫోకస్ చేసి... తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పరిరక్షణ చేపట్టాలని సూచించారు.

నార్త్, సౌత్ విభేదాలు సృష్టిస్తున్నారు

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పాలన ముదనష్టంగా ఉండి... బీజేపేతర ప్రాంతాల్లో పాలనపై ప్రధాని మోడీ వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని నారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలన తీరు, ఉచితాలపై మోడీ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఇప్పటికే విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై పొలిటికల్‌గా మోడీ ఒకవైపు, అడ్మినేషన్ పరంగా గవర్నర్లతో మరోవైపు నుంచి దాడి జరుగుతుందన్నారు. దీంట్లో భాగంగా సౌత్, నార్త్ పేరిట కామెంట్లతో దేశాన్ని విచ్ఛిన్నం చేసి... నార్త్ ఇండియాలో మెజార్టీ ఓట్లతో సాధించేలా రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ పేరుతో దేశాన్ని ఐక్యంగా ఉంచొద్దన్న యోచనలో బీజేపీ ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలు బలపడే కొద్దీ... జాతీయ పార్టీలకు నష్టం ఉంటుందన్నారు. అది లెఫ్ట్ పార్టీలకు ఏం అతీతం కాదన్నారు. ఒకప్పుడు బంద్‌లు, రాస్తారోకోలు, జన జీవనాన్ని స్థంభింపజేసే పరిస్థితులు ఉండేవన్నారు. అయితే ఇప్పుడు ఆ ఆధారాలు తగ్గాయని చెప్పుకొచ్చారు.

మహేశ్వర్ రెడ్డిది చిలకజోస్యం...

త్వరలో తెలంగాణ సీఎంని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ మార్చుతుందంటూ బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి చిలక జోస్యం చెబుతున్నారని నారాయణ ఎద్దేవా చేశారు. చిలక జోస్యానికి, ప్రాక్టికల్‌కు సంబంధం లేదన్నారు. మహేశ్వర్ రెడ్డివి కేవలం కలలు మాత్రమే అన్నారు. తెలంగాణ సీఎం మారాల నేది బీజేపీ ఆశ అని... అది నిరాశగానే మిగులుందన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలంటూ అధికారుల కమిటీ రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదించిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన దస్త్రంపై గతనెల 30న ఆయన సంతకం చేశారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాలు, కాలేజీలు, ఇతర విద్యాసంస్థలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంస్థలోపాటు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థలో చదువుతున్న విద్యార్థులకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి మెస్, కాస్మోటిక్ చార్జీలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. వాటిని ఇప్పుడు పెంచామని వివరించారు.

నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా కూరగాయలు, నూనెలు, చక్కెర, ఆహార పదార్థాలు, గ్యాస్ వంటి ధరలు పెరిగాయని తెలిపారు. పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచామని పేర్కొన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు ఈనెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వివరించారు. ఈ నిర్ణయం వల్ల సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

మెస్ చార్జీల పెంపు


కేటగిరీ	ప్రస్తుత చార్జీలు	పెంచిన చార్జీలు
3 నుంచి ఏడో తరగతి	రూ.950	రూ.1,330
8 నుంచి పదో తరగతి	రూ.1,100	రూ.1,540
ఇంటర్ నుంచి పీజీ	రూ.1,500	రూ.2,100

కాస్మోటిక్ చార్జీల పెంపు

తరగతి	ప్రస్తుత చార్జీలు	పెంచిన చార్జీలు
3 నుంచి ఏడు (అమ్మాయిలు)	రూ.55	రూ.175
8 నుంచి పది (అమ్మాయిలు)	రూ.75	రూ.275
3 నుంచి ఏడు (అబ్బాయిలు)	రూ.62	రూ.150
8 నుంచి పది (అబ్బాయిలు)	రూ.62	రూ.200

ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా
అరుదైన గుండె జబ్బుకు నిమ్స్‌లో చికిత్స

దేశంలోనే తొలిసారిగా 35ఎంఎం వాల్వ్‌ను అమర్చిన వైద్యులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిమ్స్ గుండె వైద్య నిపుణులు దేశంలోనే తొలిసారిగా 20 ఏండ్ల రోగి ఒకరికి 35 మిల్లీమీటర్ల కొలత కలిగిన వాల్వ్‌ను అమర్చారు. గుండె కుడి కవాటం నుంచి పల్మనరీ ఆర్టరీ వరకు దీనిని రక్త ప్రసరణకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడనున్నది. దీనికి తోడు ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే కేవలం రెండు, మూడు గంటల వ్యవధిలో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులు రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు వసూలు చేస్తున్న ఈ చికిత్సను నిమ్స్‌లో సీఎంఆర్ఎఫ్ కింద కేవలం రూ.15 లక్షల ఖర్చుతో పూర్తి చేశారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను శనివారం హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కార్డియాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఒ.సాయి సతీష్ వివరించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నారాయణపూర్‌కు చెందిన బానోత్ అశోక్‌కు 20 సంవత్సరాలు. అతను పుట్టుకతోనే గుండె జబ్బుతో జన్మించాడు. తన ఐదో ఏటా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నీలిరంగులోకి మారిపోవడం వంటి లక్షణాలు ఉండటంతో సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రి లో ఆపరేషన్ చేయించుకున్నాడు. గడిచిన నాలుగేండ్ల వరకు ఆరోగ్యంగా ఉన్న తను శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది, గుండెదడ రావడంతో పలు కార్పొరేట్ ఆస్పత్రులను సంప్రదించాడు. రోగనిర్ధారణలో అతను పల్మనరీ వాల్వ్ నుంచి రక్తం వెళ్లే మార్గంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నట్టు బయటపడింది. దీంతో ఇతర అవయవాలకు వెళ్లాల్సిన రక్తం తిరిగి వెనక్కి రావడంతో ప్రాణాలకే ముప్పు ఉండొచ్చని గుర్తించారు. అయితే చికిత్సకు కార్పొరేట్ చెప్పిన మొత్తం ఖర్చు భరించే స్థోమత లేని వారు నిమ్స్‌ను ఆశ్రయించారు.

అక్కడి వైద్యులు పరీక్షలు చేసి ఓపెన్ హార్ట్ సర్జరీ మరోసారి చేయడం మంచిది కాదని నిర్ణయించారు. దీంతో వాల్వ్‌ను తొడ భాగం నుంచి పంపించి అమర్చేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే 20 ఏండ్ల వయస్సు, రోగికి 35 ఎంఎం వాల్వ్ అవసరమైంది. వాల్వ్‌లను తయారు చేసే కంపెనీలు ఆ సైజ్‌వి ఉత్పత్తి లేవని చెప్పడంతో సమస్య మొదటికొచ్చింది. దీంతో నిమ్స్ చొరవ తీసుకోవడంతో కంపెనీ ప్రత్యేకంగా 35ఎంఎం వాల్వ్‌ను సరఫరా చేసింది.

ఆపరేషన్ విజయ వంతం కావడంతో రోగిని డిశ్చార్జ్ చేస్తున్నట్టు డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. గర్భవతులుగా ఉన్న సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, కొన్ని రకాల మం దుల వాడకం ద్వారా ఇలాంటి లోపాలతో పిల్లలు పుట్టే ప్రమాదముందని హెచ్చరించారు. గుండె జబ్బులకు సంబంధించిన కుటుంబ వారసత్వ చరిత్ర కలిగిన వారు గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో జన్యు సలహాలు, కౌన్సిలింగ్ తీసుకుంటే మంచిదని డాక్టర్ సాయి సతీష్ సూచించారు. మేనరికపు వివాహాల కారణం గా అన్ని రకాల జబ్బులు వచ్చే అవకాశముం దని తెలిపారు. ఈ సమావేశంలో బానోత్ అశోక్‌తో పాటు ఆయన తల్లి పాల్గొన్నారు. కాగా ఈ ప్రొసీజర్‌ను డాక్టర్ సాయి సతీష్ నేతృత్వంలో డాక్టర్ హేమంత్, డాక్టర్ శైలేష్ భాటియా, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అమర్ నాథ్, డాక్టర్ తియగు, అనేస్తియటిస్ట్ డాక్టర్ అద్నాన్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్లు ఓం ప్రకాష్, ప్రమీల, ఎం.శ్రీనివాస్ బాబు, సిస్టర్స్ ఫ్లోరెన్స్, మీనా కుమారి విజయవంతం చేశారు.

రిజర్వేషన్ దామాషా ఖరారుకే..

- బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం : రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్
- విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమిషన్



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యూమరేటర్లకు అందించాలని చెప్పారు.

ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించాయని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. సర్వేలో అన్ని కుటుంబాలు నమోదయ్యేలా ఆయా కుల సంఘాల ప్రతినిధులు చూడాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్, సభ్యులకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్ భాషా షేక్ మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండీ రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కూటమి గెలుపుతోనే రాజ్యాంగ పరిరక్షణ

- జార్ఖండ్ ఎన్నికల్లో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ కూటమి విజయంతోనే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమని జార్ఖండ్ ఎన్నికల పరిశీలకులు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. శనివారం జార్ఖండ్ రాష్ట్రంలోని రాంఘడ్ నియోజకవర్గంలో విస్తృతంగా ఆయన పర్యటించారు. రాంఘడ్ నియోజకవర్గంలోని దుల్మి, చిత్తార్పూర్, గోలాస్ బ్లాక్‌లలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం, బూత్ స్థాయి సమావేశాలు, సోషల్ మీడియా ప్రచారం తదితరాంశాలపై స్థానిక బ్లాక్ కాంగ్రెస్ నేతలకు సలహాలు, సూచనలు ఇచ్చారు.

రాంఘడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మమతాదేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ, భావ ప్రకటన, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వం ఉండాలని సూచించారు. ఆ లక్ష్యం నెరవేరాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తోపాటు స్థానిక నేతలతో కూటమి మ్యానిఫెస్టోలపై ఆయన చర్చించారు. సమావేశంలో డిప్యూటీ సీఎంతోపాటు ఏఐసీసీ మెంబర్ సుధాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు తారిఖ్ అన్వర్, కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు షాజాద్ అన్వర్, రాంఘర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజరంగ్ మహతో, జిల్లా అధ్యక్షులు మున్నా పాశ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

మెస్‌చార్జీల పెంపు హర్షనీయం

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెస్ చార్జీలను మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1,330 వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ.1,110 నుంచి రూ.1,540 వరకు, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి రూ.2,100 వరకు పెంచిందని తెలిపారు.

కాస్మోటిక్ చార్జీలు మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175 వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275 వరకు, అబ్బాయిలకు మూడు నుంచి ఏడో తరగతి వరకు రూ.62 నుంచి రూ.150 వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి అబ్బాయిలకు రూ.62 నుంచి రూ.200 వరకు పెంచుతూ జీవో 9ని ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ చార్జీల పెరుగుదలతో విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్పు, డిప్యూటీ వార్డెన్ల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

సీతారామపై మంత్రుల సమీక్ష



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై శనివారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఇంజినీర్లు, అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వచ్చే ఆరు నెలలు చాలా కీలకమని చెప్పారు. సత్తుపల్లి ట్రంకు, ట్రంక్ కెనాల్, యాతలకుంట వరకు పనులు పూర్తి చేసి వచ్చే పంటకాలానికి సాగునీరందించే అవకాశమున్నదన్నారు. దానికి సంబంధించి డిజైన్లు, టెండర్ల ప్రక్రియ వెంటనే చేపట్టాల్సిందిగా సాగునీటిశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్టు 15న ప్రారంభోత్సవం చేసుకున్న ఈ పథకానికి మన శాఖ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు.

ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అధికారులు త్వరితగతిన పనులకు శ్రీకారం చుట్టాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించి, తనకు ఎప్పటికప్పుడు వివరాలు అందచేయాల్సిందిగా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ను ఆదేశించారు.

మొయినాబాద్ గురుకుల కోడింగ్ పాఠశాలపై అసత్య ప్రచారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మొయినాబాద్ ప్రాంతంలోని ప్రత్యేక పాఠశాలగా ప్రారంభమైన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కోడింగ్ పాఠశాలని మూసేస్తున్నట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పాఠశాలని శంకర్‌పల్లి బాలికల గురుకుల పాఠశాలకు అనుసంధానంగా మార్చినట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన కోడింగ్ నైపుణ్యాన్ని నేర్పించేందుకు నిర్మాణాత్మక చర్యల్ని చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

జనావాసంలోకి జాతీయ పక్షి నెమలి

నవతెలంగాణ - మలక్‌పేట్

అడవులలో తిరుగుతూ జనాలకు అరుదుగా కనిపించే మన జాతీయ పక్షి నెమలి శనివారం మలక్‌పేట్‌లోని ఆజంపురాలో కనిపించింది. నెమలిని చూసిన ఆ ప్రాంత వ్యాపారి మహమ్మద్ అంజాద్ దానిని పట్టుకొని చాదర్ఘాట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అరుదుగా కనిపించే పక్షి కావడంతో ఎంతో మంది ఆసక్తితో ఫోన్లలో బంధించారు. ఏ ప్రాంతం నుంచి వచ్చిందోనని ఆ ప్రాంతవాసులు చర్చించుకుంటున్నారు. ఎట్టకేలకు పోలీసులు నెమలిని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.



1000మీటర్ల పరుగులో ఏడు పతకాలు

కోచ్ వినోద్

నవతెలంగాణ - హయత్‌నగర్

1000మీటర్ల పరుగులో హయత్‌నగర్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో చదువుతున్న క్రీడాకారులు ఏడు పతకాలను సాధించినట్లు కోచ్ వినోద్ తెలి పారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడు తూ నిజాం కాలేజీలో నిర్వహించిన 34వ దేవేం దర్ యాదవ్ మెమోరియల్ 2024 మెమోరియల్ స్కూలుకు సుధీర్ ఫౌండేషన్ తోడుగా నిలుస్తూ.. రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా ప్రత్యేక క్రీడా శిక్షణకు కోచ్‌ను నియమించి, శిక్షణ అందిస్తున్నామన్నారు.



గుర్రపు డెక్క తొలగించండి





- ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని మూడు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులలో గుర్రపు డెక్క పెరిగి దుర్వాసన వెదజల్లుతుం దన్నారు. చెరువు చుట్టుపక్కల కాలనీవాసులు దోమలు వివిధ రకాల క్రిమి కీటకాలతో నానా ఇబ్బందులు పడుతారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు మలేరియా, డెంగ్యూ వంటి వివిధ వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని చందన చెరువు, మంత్రాలు చెరువు, పెద్ద చెరువు వంటి మూడు చెరువుల్లో మురుగు నీరు కలిస్తుందని, ఆ మురుగు నీటిని శుద్ధి చేసేందుకు పరిశు భ్రత యంత్రాన్ని ఏర్పాటుకు చేసేందుకు అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఓపెన్ జిమ్‌లో పాడైన పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వందలాది మంది ప్రజల అవసరాల విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చెరువులను పరిశు భ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరీపైన ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, రమన్, జంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ వీరు రెడ్డి తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ- నాగోల్

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త విద్యార్థులకు సూచించారు. ప్రో కబడ్డీ క్రీడ జూనియర్స్‌లో తెలంగాణలో గ్రూప్ సి విభాగంలో ఛాంపియన్‌గా నిలిచి..త్వరలో పూణే వేదికగా జరిగే జాతీయస్థాయి ప్రో కబడ్డీ పోటీలకు వెళ్తున్న నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను చదువులతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడలను గుర్తించి, ప్రోత్స హించినట్లయితే వారు క్రీడాకారులుగా రాణి స్తూ వారు చదివే పాఠశాలకు, వారి ప్రాంతానికి, తల్లీదండ్రులకు మంచి పేరు తేగలుగుతారని అన్నారు. అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడాకారులకు తన సహకారం ఎల్ల వేళలా ఉంటుందని చెప్పారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో పదికి పది గ్రేడ్ మార్కులు సాధించిన వారికి తాను రూ. 10,000 నగదు, గోల్డ్ మెడల్‌తో సత్కరిస్తానని ప్రకటించారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించి ఆల్ రౌండర్‌గా ఎదగల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కందికంటి ఖన్నా గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్య నారాయణలు మాట్లాడుతూ.. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రో కబడ్డీ జూనియర్స్‌లో తెలంగాణ స్థాయిలో ఛాంపియన్‌గా నిలువడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల, పాఠశాల అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. ప్రో కబడ్డీ జూనియర్స్ ఆడేందుకు విద్యార్థులకు డ్రెస్సులు, ష్) అందించి ప్రోత్సహించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన నాగోల్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ..నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులు ప్రో కబడ్డీ జూనియర్స్‌లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్నారని తెలిపారు. తర్వాత ప్రో కబడ్డీ జూనియర్స్ క్రీడా కారులకు ధ్రువపత్రాలను అందజేశారు. అదే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీలో స్టేట్ టీంకి సెలక్ట్ అయిన నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్ధార్థ్‌ని సత్కరిం చారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను తీర్చి దిద్దిన ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్, మమత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు శంకర్ నాయక్, మమత, విమల, వెంక టేష్, శ్రీదేవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.







సమాజంలో వైద్య వృత్తి గౌరవప్రదమైనది



- ఎమ్మెల్యే బలాల

నవతెలంగాణ-మలక్‌పేట్

సమాజంలో వైద్య వృత్తిలో పని చేసేవారి పట్ల ప్రతీ ఒక్కరం గౌరవప్రదంగా ఉండాలని ఎమ్మెల్యే బలాల అన్నారు. మలక్‌పేట్‌లోని ఏరియా వైద్యశాలలో వైద్యశాల అధికారి ఏం. కరుణాకర్ రావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు వైద్య సిబ్బంది శనివారం ఎమ్మెల్యేతో కలిసి కరుణాకర్ రావును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం రోగులకు వైద్య సేవలు అందిస్తూ వారి ఆదరాభిమానాలు పొందుతున్నారని చెప్పారు. కరోనా సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి సేవలను కొనియాడారు. వైద్య అధికారి ఎం. కరుణాకర్ రావు ఏ వైద్యశాలలో పనిచేసిన అందరితో మంచిగా ఉంటూ అభిమానాన్ని పొందే వారిని చెప్పారు. ఉద్యోగ విరమణ పొందడం బాధేనని, శేష జీవితం సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్యశాలను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. కావాల్సిన మందులను అందుబాటులో ఉంచుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్ బాగ్ కార్పొరేటర్ మినహాజుద్దీన్, వైద్యశాల సూపరిటెండెంట్లు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ నగర్ నీటి కుంటను కాపాడాలి'



నవతెలంగాణ- దిల్‌సుఖ్‌నగర్

ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నీటి కుంటను కాపాడాలని తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ, తెలంగాణ జన సమితి ప్రతినిధులు శనివారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరూర్ నగర్ మండల రెవెన్యూ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నీటి కుంట కబ్జాకు గురవుతుందని ఆరోపించారు. సర్వే నెంబర్ 9/1లో మొత్తం 150 ఎకరాల భూమి ఉండగా.. ఈ భూమిలో కొంత నీటి కుంట కూడా ఉందని గుగూల్ సెర్చ్‌లో చూపిస్తుందని తహసీల్దార్‌కు వివరించారు. కొందరు వ్యక్తులు ఇటీవల కాలంలో తమకు చెందిన భూమి అంటూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ జన సమితి ఎల్బీనగర్ ఇంచార్జి కె.వి.రంగారెడ్డి, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోరా శ్యాంసుందర్ గౌడ్, మారోజు రామారావు, పోట్లపల్లి నారాయణరావులు తదితరులు ఉన్నారు.

'ఆధార్' ఆధారంతో మిస్సింగ్ కేసు ఛేదన



నవతెలంగాణ - నాగోల్

ఏడాది కిందట ఐదుగురు పిల్లలతో అదృశ్యమైన ఓ వ్యక్తిని ఆధార్ కార్డు ఆధారంగా ఛేదించి పట్టుకు న్నారు. ఈ ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం చోటుచేసుకుం ది. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం...నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారంలో నివా సం ఉంటున్న జార్ఖండ్ రాష్ట్రం ధన్బా ద్ జిల్లా ప్రాంతానికి చెందిన భోల ప్రసాద్.. బీహార్ రాష్ట్రం మధుబని ప్రాంతానికి చెందిన మాల్తీ దేవిలు ఒకరినొకరు ఇష్టపడి 17 ఏండ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు, నలుగురు కుమారులు ఉన్నారు. చాలీచాలని జీతాలతో పిల్లల పోషణ భారం కావడంతో అప్పుడప్పుడు భార్యాభర్తల మధ్య ఘర్షణలు జరిగేవి. ఈ క్రమంలో గత సంవత్సరం నవంబర్ 8న భార్య భర్తలు ఘర్షణ జరిగింది. దీంతో బోలా ప్రసాద్ భార్యకు చెప్ప కుండా బాల్య(16), దీపక్ (12), సూరజ్(10), సునీల్(8), మనిషా(7) పిల్లలతో ఇంటి నుండి వెళ్లిపోయాడు. సాయం కాలం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య మాల్తీ దేవి తన భర్త మరియు ఐదు మంది పిల్లల ఆచూకీ కోసం ఇరుగుపొరుగు వారిని విచారించినా ఫలితం లేకపోవడం తో వెంటనే నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు. భోళా ప్రసాద్, మాల్తీ దేవిల వివాహం ప్రేమ వివాహం కావడంతో భర్త బోల ప్రసాద్ వివరాలు పూర్తిగా తెలియకపోవడం వలన పోలీసులు ఎంత ప్రయత్నం చేసినా అతని ఆచుకీ లభించలేదు. ఇటీవల కాలంలో మరోసారి బాధితురాలు ద్వారా ఆధార్ కార్డును తెప్పించుకొని స్టేషన్ ఎస్ఐ వి. రమేష్, క్రైమ్ పీసీలు సుభాష్, సాయిష్‌లకు మిస్సింగ్ కేసును ఛేదించాలని అప్పజేప్పాం. దీంతో వారు ప్రత్యేక చొరవను కనబరిచి ఆధార్ కార్డులో ఉన్న నూతన సెల్ ఫోన్ ద్వారా బోలా ప్రసాదు, తన ఐదు మంది పిల్లలతో నగరంలోని బోయిన్‌పల్లిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ప్రసాద్‌తో పాటు ఐదు మంది పిల్లలను పట్టుకొని బాధితురాలు మాల్తీదేవికి అప్పగించినట్లు సీఐ సూర్య నాయక్ తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్సై వి. రమేష్, పీసీలు సుభాష్ సాయిష్‌లను అభినందించారు.

నారాయణ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్





నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ నారాయణ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌ను మీర్ పేట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, నారా యణ విద్యాసంస్థల డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు శనివారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి అన్ని రంగాల్లో ప్రావీణ్యం కల్పిస్తూ చదువుతోపాటు క్రీడలను కూడా విద్యార్థులకు నేర్పిస్తామని అన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో చదివిన ప్రతి విద్యార్థినీ సంపూర్ణ విద్యార్థిగా తీర్చిదిద్దడమే ఆ సంస్థ యొక్క లక్ష్యం అని చెప్పారు. క్రీడలు ప్రతి విద్యార్థి దశలో ఉత్తమ జీవితం వైపుకు పయనించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ క్రీడలు కేవలం పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాబ్జి, ఏవో మాధవి, ఏడి రాజేందర్, వైస్ ప్రిన్సిపల్స్ ధరణి, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష



8 మందికి ట్రాఫిక్ డ్యూటీ

నవతెలంగాణ-హయత్‌నగర్

మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని నిత్యం ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పలువురిలో మార్పు రావడం లేదని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ కొందరికి జైల్ శిక్ష పడుతున్నా మద్యం సేవించి వాహనాలు నడుపుతునే ఉన్నారని చెప్పారు. వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్‌లో మునగానూర్‌కు చెందిన వీరబాబుకు వారం రోజుల పాటు జైల్ శిక్ష, మరో 8 మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాలని హయత్ నగర్ 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ జడ్జి తీర్పు ఇచ్చారని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

డీసీపీ కాంతిలాల్ పాటిల్‌కు సన్మానం



నవతెలంగాణ-చంపాపేట్

హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ పాటిల్ సుభాష్‌ను శనివారం హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ వారు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహాయ సహ కారాలు అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీసీపీని కలిసిన వారిలో హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ కిషన్ శర్మ, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఫుజిఉద్దీన్, దినేష్, హంజేత్, శ్రీను, అలీ హయత్ ఖాన్, ఎమ్. ఏ రషీద్, సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్, సైదాబాద్ సీఐ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు

- నారాయణ పాఠశాల జీ.ఎం.గోపాల్ రెడ్డి





నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని నారాయణ పాఠశాల జీ.ఎం.గోపాల్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీలో ఉన్న నారాయణ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఎస్.పి.ఎల్. క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల జీ.ఎం.గోపాల్ రెడ్డి, ఏ.జీ.ఎం. రవీంద్రబాబులు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వలన శారీరకంగా, మానసికంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. అంతే కాకుండా విద్య, క్రీడల్లో రాణించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యా తులు సంపాదించుకుంటారని తెలిపారు. అనంతరం ఆర్ అండ్ డి శివరంజని మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రవి కుమార్, డీన్ సుభాష్, ఉపాధ్యాయులు స్నేహ, హరిత, పీఈటీ లోకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కోరారు. పైప్ లైన్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.అదేవిధంగా కాలనివాసులకు పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తి అయిన వెంటనే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జలమండలి మేనేజర్ వాహిని, సూపర్‌వైజర్ బాలు నాయక్, కాలనీవాసులు నర్సింహారావు, యాదగిరి, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నేరాల నివారణకు సహకరించాలి

- ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేరాల నివారణకు మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాన్ షాప్, మెడికల్ అండ్ జనరల్ స్టోర్ యాజమానులతో పాటు ప్రజలు సహకరించాలని బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్ అన్నారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలు కాలనీల షాపు యజమానులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది షాపు యాజమానులు రాత్రి సమయాలలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూ, సమయపాలన పాటించటం లేదని, అందువలన షాపుల వద్ద యువకులు గొడవలు పడుతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో కేసులు కూడా నమోదు అవుతున్నాయన్నారు. నేరాల నివారణకు ప్రజలందరూ సహకరించాలన్నారు. మెడికల్ షాపులల్లో డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదన్నారు. నేరాలను అరికట్టడానికి, నేరస్తులను త్వరగా పట్టుకోవటానికి ప్రతి షాపు యాజమాన్యం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలు కాలనీల ప్రజలు, షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌స్పెక్టర్ సైదయ్యను కలిసిన పత్తికుమార్



నవతెలంగాణ-కాప్రా
జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఇన్‌స్పెక్టర్ సైదయ్యను మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల అంశంలో ప్రతీఒక్కరి సహకారం అవసరమన్నారు. ఇన్‌స్పెక్టర్‌ను సన్మానించిన వారిలో సతీష్ యాదవ్, సాయిలు, తదితరులున్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన

- నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఎన్యుమరేటర్లు నాగారం పురపాలక సంఘ పరిధిలో నిర్వహిస్తున్న డోర్ టూ డోర్ సర్వేను మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ఎన్యుమరేటర్లలతో మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

చర్లపల్లిని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా
చర్లపల్లి డివిజన్‌కు అవసరమైన నిధులను వెచ్చించి ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి పరుస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, నేమూరీ మహేష్ గౌడ్, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, సారా వినోద్ ముదిరాజ్ తదితరులు చర్లపల్లి డివిజన్ అభివృద్ధి విషయమై ఎమ్మెల్యేను కలిశారు. కుషాయిగూడ పోచమ్మ గుడి డిమార్ట్, శివ సాయి నగర్, వాసవీ శివ నగర్ ప్రధాన రహదారిలో బాక్స్ డ్రైన్, రోడ్డు నిర్మాణం, చర్లపల్లి శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని కోరారు. విస్టా ఓమ్స్‌లో జంపింగ్ ద్వారా తప్పుగా వచ్చిన లక్షల రూపాయల నీటి బిల్లుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని చర్లపల్లి డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు జైపాల్ రెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

'రిజర్వేషన్ల దామాషా'పై అభిప్రాయ సేకరణ

- 7న రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటు
- హాజరుకానున్న బీసీ కమిషన్ సభ్యులు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి గల పార్టీలు, ప్రజల నుంచి సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను స్వీకరించడానికి తెలంగాణ బీసీ కమిషన్ అభిప్రాయ సేకరణ చేపట్టడానికి నిర్ణయించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణను రంగారెడ్డి కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ నేతత్వంలోని సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, మెంబర్ సెక్రెటరీతో కూడిన సభ్యుల బృందం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఆయా కులాల స్థితిగతులపై తెలంగాణ కమిషన్ బృందానికి వ్యక్తులు, బీసీ సంఘాలు, సంచార జాతులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కుల సంఘాలు, సమోదిత, సమోదుకాని అసోషియేషన్ల నుంచి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, వారి సంబధిత కేసులను పేర్కొంటూ స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను సభ్యుల ముందు హాజరై ప్రకటనలో ఇచ్చిన నమూనాలో "వెరిఫికేషన్ అఫిడవిట్" తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం లేదా ఏదైనా బాషలో తెలంగాణ బీసీ కమిషన్‌కు సమర్పించాలని తెలిపారు. ఈ నోటిఫికేషన్ పూర్తి సమాచారం https://www.telangana.gov.in వెబ్ సైట్‌లో ఉంటుందని తెలిపారు.

జలమండలిలో ఐదుగురికి కారుణ్య నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో
జలమండలిలో ఐదుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ఉద్యోగుల వారసులకు వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ నియామక పత్రాలను శనివారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్.ప్రవీణ్ కుమార్, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఏఎస్‌రావుకు నివాళ్లు..



నవతెలంగాణ-కాప్రా
తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్‌రావు 21వ వర్ధంతి సందర్భంగా కమలానగర్ ఆఫీసులో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా ప్రముఖ రచయిత జయ ప్రకాష్ ఏఎస్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఎస్‌రావు గొప్ప దార్శనీకుడని అని చెప్పారు. కడు పేదరికంలో జన్మించి, తిండికి కూడా ఇబ్బందులు పడి, చదువును ప్రేమించి ఉన్నత చదువులు చదివారని చెప్పారు. అమెరికా స్టాంఫర్డ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి ఇండియాకు వచ్చి దేశ స్వావలంబనకు పనిచేశారని చెప్పారు. ఆయన దేశ ప్రయోజనాలే మిన్నగా దేశ సేవకు అంకితం అయ్యారని అన్నారు. స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు ఎంతో మహోన్నతమైన వ్యక్తిత్వం కలవారని అన్నారు. అధ్యక్షుడు గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్ రావు జయంతి సెప్టెంబర్ 20 నుండి వర్ధంతి అక్టోబర్ 31 వరకు డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాలు నిర్వహించామని చెప్పారు. దానిలో ఇప్పటికే దాదాపు 10 విద్యాసంస్థలు 20 నివాస ప్రాంతాలు మహా మనీషి డాక్టర్ ఏఎస్ రావు చిత్ర ప్రదర్శన, విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ ప్రసంగాలు చేశారని తెలిపారు. విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించాని చెప్పారు. ప్రతిభ కనబరిచిన వారికి నవంబర్ 4వ తేదీన కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో ముగింపు సభ నిర్వహించి బహుమతి ప్రదానం చేస్తామన్నారు. అనంతరం రుక్కయ్య, చంద్రశేఖర్, శివ ప్రసాద్, జయరాజ్‌లు ప్రసంగించారు. అనంతరం సభ్యులందరూ డాక్టర్ ఏఎస్ రావు చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస్, శ్రీనివాసరావు, రుక్కయ్య, జయరాజ్, హరి ప్రసాద్, యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సమాఖ్య మేడ్చల్ మండలాధ్యక్షుడిగా కే.సహేందర్



నవతెలంగాణ-మేడ్చల్
మేడ్చల్ మండల దళిత సమాఖ్య మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన కె.సహేందర్ నియమితులయ్యారు. శనివారం తెలంగాణ దళిత సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు రామ్మోహన్ కె.సహేందర్‌కు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని వెల్లడించారు.

ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా
పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాల్లో భాగంగా శనివారం ఈసీఐఎల్ నారాయణ స్కూల్‌లో డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ సినిమాను, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు ఉన్నతమైన వ్యక్తిత్వం గల వారని చెప్పారు. తిండికి కరువైనా, విద్యను ప్రేమించి ఉన్నత చదువులు చదివారని తెలిపారు. విదేశాల్లో చదివినా అక్కడే స్థిరపడకుండా భారతదేశానికి వచ్చి ఎన్నో ఉత్పత్తులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈసీఐఎల్‌ను ఈ ఏరియాలో నిర్మించి వేలాది మందికి ఉద్యోగాలు, లక్షలాది మందికి ఉపాధి, కోట్లాదిమందికి స్ఫూర్తి ఇచ్చారన్నారు. అనేక మంది శాస్త్రవేత్తలు స్వాతంత్ర పోరాట సమయంలో భారతదేశానికి వచ్చి దేశానికి అనేక సేవలు చేశారని చెప్పారు. ఆ మహనీయుడి జీవితం గురించి మనందరం తెలుసుకోవాలన్నారు. ఆయన చెప్పిన నడవడిని ఆచరణలో పెట్టి పయనించాలని చెప్పారు. అనంతరం టీచర్లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు పయనించిన తీరు మనందరం ఆదర్శంగా తీసుకొని, చదువును లక్ష్యంగా చేసుకొని విజ్ఞానవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ శ్రీమన్నారాయణ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. నారాయణస్కూల్‌లో విద్యార్థుల ప్రతిస్పందన చాలా ప్రోత్సాహకరంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు జీవ పరిణామ సిద్ధాంతంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారికి నాలుగో తేదీన కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.

క్రీడల్లో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ





- విద్యార్థులను అభినందించిన హెచ్‌ఎం

నవతెలంగాణ-శామీర్‌పేట
మూడు చింతలపల్లి మండలం కేశవరం జిలా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి అఖిల 43వ జూనియర్ అంతర్ జిల్లా ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచి పతకం సాధించింది. శనివారం ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు, తదితరులు అఖిలను అభినందించారు. గత నెల వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జిల్లాస్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో కేశవరం స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులను, వ్యాయమ ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

అయ్యప్ప ధర్మ ప్రచార సభ

రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా రొండా మల్లారెడ్డి





నవతెలంగాణ- మేడ్చల్
అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన రొండా మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం పూడూరు గ్రామంలోని హరిహర నందన అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి వేతి తిరుమలరావు, తెలుగు రాష్ట్రాల కన్వీనర్ రాచర్ల రమేష్, జాతీయ కార్యదర్శి సిరిశెట్టి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి కర్క సిద్దు పాల్గొని రొండ మల్లారెడ్డిని తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల గురవయ్య, రాష్ట్ర జోనల్ కార్యదర్శి జాప మల్లేష్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాయిలు, జిల్లా కార్యదర్శి మధు,జిల్లా కోశాధికారి నరసింహ, మేడ్చల్ జిల్లా పీఆర్వో సురేష్, ఈసీ సభ్యుడు మహేష్, ఏబీవీపీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానోత్సవ్ పార్టిసిఫికేషన్ సర్టిఫికెట్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా
మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు యూడబ్ల్యూహెచ్, ఆకృతి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞానోత్సవ్ పార్టిసిఫికేషన్ సర్టిఫికెట్లను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితంలో జ్ఞానాన్ని మెరుగుపరచాలని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో క్విజ్ డిబెట్, ఉపన్యాసం, వ్యాసరచన, విజ్ఞాన్ ఉత్సవ్ పేరిట యూడబ్ల్యూహెచ్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఆకృతి ప్రాజెక్ట్‌లో భాగంగా ఎక్స్‌పోజర్ విజిట్ అనే ప్రోగ్రాం సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కాంపిటీషన్‌లో ఎంపీహెచ్‌ఎస్ తిరుమలానగర్ స్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థలకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఈటల



నవతెలంగాణ-కీసర
కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కీసర గుట్ట భవానీ శ్రీరామలింగేశ్వర స్వామిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రంరెడ్డిలు శనివారం దర్శించుకున్నారు. ఆలయ మండపంలో ఎంపీకి వేదపండితులు స్వామి వారి ఆశీర్వచం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ ఈఓ తో పాటు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి, మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, సుధాకర్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, తదితరులున్నారు.

ఘనంగా కార్తీక మాసం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ -శామీర్‌పేట
శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శామీర్ పేట మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలను నిర్వహించారు. కార్తీకమాసం తొలిరోజు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కాగా పూజారి గోత్రనామాలతో అర్చనలు చేసి స్వామివారికి అభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు.

రొటీన్ ఇమ్యూనైజేషన్‌పై జిల్లా స్థాయి శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో
రొటీన్ ఇమ్యూనైజేషన్‌పై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం శనివారం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ ఎం.సరస్వతి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి శిక్షకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన వైద్య అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ వ్యాక్సినేషన్‌ను పెంచడం, ఆరోగ్య సేవల అందుబాటును మెరుగుపర్చ డమే లక్ష్యంగా ఈ శిక్షణను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య సేవల్లో సమగ్రత, సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేయనున్నట్టు తెలిపారు.

నేడు విద్యుత్తు సమస్యలపై సదస్సు



నవతెలంగాణ-శామీర్‌పేట
విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నేడు (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి 1గంట వరకు విద్యుత్తు సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు శామీర్ పేట ఏఈ రాఘవేంద్రరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చినా మరేదైనా సమస్య ఉంటే ఈ సదస్సులో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-ఉప్పల్
కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లోని కాలనీ సమస్యలపై కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, కాలనీ నాయకులు మాట్లాడుతూ.. కాలనీలోని పలు రోడ్లల్లో చెత్త డంపింగ్ యార్డుగా మారుతుందన్నారు. సీనియర్ సిటిజెన్‌కు భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా అంశాలపై నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. కాలనీలో సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలాజీ ఎన్‌క్లేవ్ ప్రధాన కార్యదర్శి కవిన్ కెన్నెడీ, జాయింట్ సెక్రెటరీ శశికుమార్ తదితరులున్నారు.

అధికారికంగా 'సదర్ సమ్మేళనం' వేడుకలు



- ధన్యవాదాలు తెలిపిన యాదవ ఐక్య వేదిక

నవతెలంగాణ-సిటీబ్యూరో
'సదర్ సమ్మేళనం' వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండగగా గుర్తిస్తూ జీవోను విడుదల చేయడం పట్ల యాదవ ఐక్య వేదిక హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జీవో విడుదలకు కీలక పాత్ర పోషించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. యాదవ ఐక్య వేదిక తరుపున యల్లావుల చక్రధర్‌యాదవ్, ఎం.బీ.కష్ణయాదవ్, జంగిటి మురళీధర్ యాదవ్, నాగెల్లి అంజన్‌యాదవ్, జంగిటి ప్రవీణ్ యాదవ్, ఉడత రామ్‌యాదవ్, ముడికె శ్రీనివాస్‌యాదవ్, పి.రామోహన్ యాదవ్, కె.సుధాకర్ యాదవ్, మేకల రాములు యాదవ్, జంగాల శంకర్ యాదవ్, బొల్లబోయిన శ్రీనివాస్ యాదవ్, బోయిని శంకర్, మహేష్ యాదవ్ యాదవులకు శుభాకాంక్షలు తెలిపారు.

'బ్రెయిన్ స్ట్రోక్'పై అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో
బ్రెయిన్ స్ట్రోక్ సమస్య, దాని లక్షణాలు, అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతుల గురించి వివరించేందుకు ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి చెందిన స్ట్రోక్ స్పెషలిస్ట్ డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్ మాట్లాడుతూ 'బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు మెదడులో రక్తప్రసారం నిలిచిపోయి.. దానివల్ల ఏదైనా ఒక ప్రాంతం చనిపోతుంది. ఏ ప్రాంతం పాడైందో అందుకు సంబంధించిన సమస్య లక్షణాలు మనకు కనిపిస్తాయి. గుండెపోటులా కాకుండా ఇందులో పలు రకాల అవయవాలపై ప్రభావం కనిపించొచ్చు. చూపు పోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మూతి వంకర పోవడం, మాట రాకపోవడం, నడవలేకపోవడం.. ఇలాంటివన్నీ స్ట్రోక్ లక్షణాలే. ఇవి వచ్చినప్పుడు మొదటి మూడు గంటల్లోగా సరైన ఆస్పత్రిలో సరైన వైద్యుడి వద్దకు తీసుకెళ్తే వెంటనే నయం చేయొచ్చు. స్ట్రోక్ తీవ్రతను బట్టి ఇంజెక్షన్ ఇవ్వడం, మెకానికల్ థ్రాంబెక్టమీ చేయడం లేదా అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స చేయడం లాంటి చికిత్సా పద్ధతులు పాటిస్తాం. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఈ అన్ని రకాల చికిత్సలకు అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయి. ఇక్కడ ఒక స్ట్రోక్ స్పెషలిస్టు, న్యూరాలజిస్టు, న్యూరోసర్జన్లు, స్పీచ్ థెరపిస్టు, ఫిజియోథెరపీ డిపార్ట్‌మెంటు, సైకాలజిస్టు, సైకియాట్రిస్టు.. ఇలా అందరూ ఉన్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ వైద్య నిపుణులతో ఉచిత కన్సల్టేషన్ సదుపాయం కల్పించారు. స్ట్రోక్ వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దీర్ఘకాలంలో చేయాల్సిన, చేయకూడని అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్ట్రోక్ స్పెషలిస్టు డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్, న్యూరాలజిస్టు డాక్టర్ నీలోఫర్ అలీ, న్యూరో సర్జన్ డాక్టర్ అనిరుధ్ కె.పురోహిత్, స్పీచ్ థెరపిస్టు డాక్టర్ మోహన్ ఘంటసాల, ఫిజియోథెరపిస్టు డాక్టర్ షెరిన్ శామ్యూల్, సైకాలజిస్టు డాక్టర్ జాన్సే థామస్, డైటీషియన్ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిట్టా సునీల్



నవతెలంగాణ-కూకట్ పల్లి

ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ జన్మదిన సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ మంచ్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె పి.వివేకానంద్‌ను రంగారెడ్డినగర్ డివిజన్ విజయనగర్ కాలనీ బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాలునేత, నాగరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

కంటి చూపుపై అశ్రద్ధ చేయకండి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కంటి చూపుపై అశ్రద్ధవహించొద్దని, సర్వేంద్రియానం నయనం ప్రధానమని ఎస్.పి ఆర్.గ్లోబల్ ట్రస్టు, పాఠశాల చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి, చిత్తారమ్మదేవి నగర్‌లో ఎస్పిఆర్ గ్లోబల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ వైద్య శిబిరాలు వరమని ఆయన తెలిపారు. పెద్ద సంఖ్యలో రావడంతో సమయం సరిపోక చాలామందికి వైద్య పరీక్షలు చేయించుకోలేకపోయారని మరో 10 రోజుల్లో ఈ వైద్య శిబిరం మళ్లీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో దశలవారీగా పేద ప్రజల నివాసిత ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులచే 250 మందికి పైగా కంటి పరీక్షలు చేశారు. చూపు మందగించిన వారికి కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. మన శరీర అవయవాల్లో అత్యంత ముఖ్యమైనవి కళ్ళని నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం కారణంగా చాలామందికి చూపు సమస్యలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్‌లో ఉచిత ప్రవేశం పొందడం అభినందనీయం

- ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీకి చెందిన, షౌఖత్ అలీ మున్న కుమార్తె ఖినా సుమయిరా వరంగల్‌లోని ప్రతిమ ఆస్పత్రి లో వైద్య విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంబీబీఎస్‌లో ఉచితంగా ప్రవేశం పొందడం చాలా అభినదించదగ్గ విషయమన్నారు. వైద్య వృత్తి సమాజంలో గొప్ప వృత్తి అని, ప్రాణం పోసే డాక్టర్ వృత్తి గొప్పదని, బాగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు గల డాక్టర్‌గా సమాజంలో సేవ చేయాలని పేద వారికి, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలని అకాంక్షిస్తున్నాని అన్నారు.

శ్మశాన వాటిక పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా స్మశానవాటికలో, సుమారు కోటి రూపాయల నిధులతో, జరుగుతున్న సుందరికరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శంశిగుడా స్మశానవాటికలో ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియచేసారు. అంతిమయాత్రలో కూడా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఏఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనపై సన్నాహక సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కుల గణన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కెవిఆర్ గార్డెన్స్ కొంపల్లి నందు నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమగ్రహ ఇంటింటి సర్వే కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేస్తూ ప్రతి ఇంటికి కుల గణన సర్వే నిర్వహించే అధికారులకు తోడ్పడాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల గణన సర్వే ఏర్పాటు చేస్తుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జెడ్పీటీసీ చైర్ పర్సన్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ ,డాక్టర్ జి.వి. వెన్నెల, డిసిసి అధ్యక్షులు కే.యమ్ ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఎం రిలీఫ్ ఫండ్ అనారోగ్య సమయంలో నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యపరంగా క్షేమంగా ఉండాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే స్పందించి, ఇంచార్జ్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల ఎల్.ఓ.సిని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్.ఓ.సి



పత్రాలను సదరు భాదిత కుటుంబానికి శనివారం మాజీ ఎమ్మెల్యే సచివాలయ ఆవరణలో అందజేశారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యేకి భాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్



- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల పక్షపాతి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కుల గణ పక్రియపై సలహాల సన్నాహక సమావేశం శనివారం కొంపల్లిలోనీ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిచారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఆమాటను నిలబెట్టడం ప్రతి కాంగ్రెస్ నాయకుడి బాధ్యతన్నారు. బలహీన వర్గాల సామాజిక న్యాయం సంపద సమాన పంపిణీ కొరకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కుల గణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలోనే 2011లో కులగణన జరిగిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కుల గణన జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కార్మికుల అడ్డాలో షెడ్డు నిర్మాణానికి సహకరించండి

- సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ

కార్యదర్శి ఉమా మహేష్

నవ తెలంగాణ - బాలానగర్



కార్మికుల అడ్డాలో షెడ్డు నిర్మాణానికి సహకరించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘాల్ ఆస్ బెస్టాస్ అడ్డా సమస్యపై కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూకట్ పల్లి జోన్ పరిధిలో ఉన్న ఆస్ బెస్టాస్ కాలనీ కమాన్ వద్ద గత 10 సంవత్సరాల నుంచి భవన నిర్మాణ కార్మికులు అడ్డగా చేసుకుని ఒక చిన్న షెడ్డును వేసుకుని కార్మికుల సమస్యలు, ప్రతి అమావాస్య రోజు సమావేశం నిర్వహించుకుంటున్నారని తెలిపారు. షెడ్డు వేసినప్పుడు కేవలం 50 మంది కార్మికులు ఉండేవారని నేడు 300 మంది కార్మికులు ప్రభుత్వం గుర్తింపు పొంది, ప్రతి అమావాస్యకు వస్తున్నారని తెలిపారు. వర్షా కాలంలో కార్మికులకు ఇబ్బంది అవుతుందని, షెడ్డును పొడిగించుకుంటే సమస్య తీరుతుందని, భవన నిర్మాణ కార్మికులకు తగిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, కూకట్ పల్లి ఏఐటీయూసీ కార్యదర్శి జి.కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప, బాలాజీ, మోహన్ రావు, ఎసేబు, దావీద్, మనోహర్ చారీ పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డీపీ పనులను ప్రారంభించిన హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీ ఎస్ఎన్ డిపి నాలా స్లాప్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 40లక్షల మంజూరు చేసారు. ఈ సందర్భంగా శనివారం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఆ కార్యకమానికి ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి పనులను ప్రారంభించారు. అనంతరం కౌసల్య కాలనీ సభ్యులు ఆయనకు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, గంగా, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సదర్ వేడుకలతో ఐక్యతను చాటుతున్న యాదవ సోదరులు



- తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్ పల్లి

సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఐక్యతను చాటుతున్న యాదవ సోదరులను మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ అభినందించారు. హైదరాబాద్ తెలంగాణ యాదవ మహాసభ మోతీనగర్, తెలంగాణ యాదవ మహాసభ ఎర్రగడ్డ, మూసాపేట యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించిన సదర్ సమ్మేళనానికి, ముఖ్య అతిథిలుగా తూము శ్రావణ్ కుమార్ హాజరైయ్యారు. ఆయనతో పాటు, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, హాజరై దున్నపోతుల విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. దీపావళి మరుసటి రోజున హైదరాబాద్ మహానగరంలో యాదవ సోదరులు, సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ, ఐక్యతను చాటుతున్నారని, హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ వేడుకలు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాదవ కుల సోదరులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబు రావు, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య ఉప్పు రాము, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పిలిస్తే పలికే నాయకుడు మాధవరం కృష్ణారావు

- బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా

నవ తెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలిస్తే పలికే నాయకుడని బాలానగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా అన్నారు.



శనివారం టీఆర్ఎస్ కెవీ అధ్యక్షులు శ్రీనివాసరాజు, రాంగోపాల్‌తోకలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన కార్యాలయంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహ్మద్ ఖాజా మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా నేనున్నానంటూ పలికే నాయుడు ఎమ్మెల్యే కృష్ణారావు సాధ్యం కాని పనులను సైతం సుసాధ్యం చేసి చూపించి సమర్థ నాయకుడని అభినందించారు.

పచ్చదనం కోసం పార్కులను సంరక్షించుకోవాలి

- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శనివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ పార్కుని ఆయన డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్యతో, జీహెచ్ఎంసీ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ పార్క్ లోకి వాకింగ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సందర్శకుల కోసం పార్క్ గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి, పార్క్ చుట్టుపక్కల మొక్కలు, ఫుట్‌పాత్‌లపై



బెంచీలను ఏర్పాటు చేస్తామన్నారు. పార్క్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మందులు లేకుండా బస్తీ దవాఖానాలు వృథా



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి

ఈ.ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బస్తీ దవాఖానాలో మందులు లేకుండా ఉండడం శోచనీయమని, అటువంటి బస్తీ దవాఖాన ఉండడం వృథా అని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఈ ఉమా మహేష్ అన్నారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ ఈ సేవ కేంద్రం వద్ద ఉన్న బస్తీ దావఖానను సిపిఐ శ్రేణులతో కలిసి సందర్శించారు. వైద్యురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్యాన్ని ఉచితంగా అందుబాటులో ఉంచడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఢిల్లీ తరహాలో బస్తీ దావఖానలను ఏర్పాటు చేశారని కానీ నేడు ఆ బస్తీ దావఖనలో కనీసం బీపీ, షుగర్ లాంటి వాటికి మందులు కూడా లేవని ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు. ప్రజలు, రోగులు నిత్యం మందులు లేవని తిరిగి వెళ్లిపోతున్నారని ఉన్న మందులు కనీసం పది రోజులకు కూడా సరిపోవట్లేదని, రక్త, బిపి, షుగర్ పరీక్షలు కూడా చెయ్యట్లేదని దానికి సరిపడా సిరంజీలు లేవని డాక్టర్, లాబ్ అసిస్టెంట్ చెపుతున్నారన్నారు. దీని వల్ల ప్రజలకు ఉపయోగమే లేకుండా పోయిందని కావున వైద్య అధికారులు తక్షణమే స్పందించి రోగులకు సరిపడా నాణ్యమైన మందులను సరఫరాచెయ్యాలని, ప్రభుత్వానికి చేతకాకపోతే ప్రజలను మభ్యపెట్టకుండా దవాఖానలను మూసుకోవాలని వ్యాఖ్యానించారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్‌లో సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, ఇలాంటి డి.ఎమ్, హెచ్.ఓ వల్ల ప్రజలకు ఉపయోగం లేదని ఇలాగే వ్యవహరిస్తే పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు సదానంద్, సహదేవ్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు చర్లపల్లి రాములు, జైపాల్ రెడ్డి, ప్రజానాట్యమండలి బాబు, స్థానికులు కయ్యుమ్, క్రాంతి, ఇమామ్‌లు పాల్గొన్నారు.

యాదవుల ఐక్యతను ప్రతిబింబిచేవి సదర్ ఉత్సవాలు

- టీపీసీసీ అధికార ప్రతినిది డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్‌లో కొరమ్స్ సదర్ సయ్యాట, మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదర్ అనేది యాదవుల ఖాదర్ అని, అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య



యాదవ్, ఎల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్ యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్‌టియుసి నాయకులు నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, వెంకటేష్ సోదరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి, జాయింట్ కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ అన్నారు. శనివారం నగరంలో సదర్ ఉత్సవాల్లో భాగంగా మొదటిసారి నరకాసుర వధ నిర్వహించి, సదర్ ఉత్సవాల ను ఘనంగా జరుపుకున్నారు. గొంటి విక్రమ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, సినీ నటి కరాటే కళ్యాణి, నటుడు శ్రీకరణ్, చికోటి ప్రవీణ్, కమిటీ సభ్యులు ముచ్చర సత్యనారాయణ యాదవ్, ఆయిలయ్య యాదవ్, కుందేళ్ళ అర్జున్ యాదవ్, మారమోని శ్రీశైలం యాదవ్, రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజా ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పొందుతున్న వారికి సీఎం సహాయక నిధి నుండి చెక్కులు అందజేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు 8 మంది లబ్ధిదారులకు పికేట్ క్యాంప్ కార్యాలయం లో చెక్కులను అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ముఖ్యంగా నిరుపేదలకు వైద్యం కోసం సీఎంఆర్ ద్వారా నిధులను కూడా ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఇప్పటికే కల్పించారని తెలిపారు.

ఎన్నో ఏండ్ల సమస్యకు పరిష్కారం

- త్వరలో తెరవనున్న తార్నాక జంక్షన్..
- నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

గత కొన్నేండ్లుగా మూసి వేయబడి ఉన్న తార్నాక చౌరస్తాను తెరిపించి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పలు దపాలుగా పోలీస్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన అధికారులు ప్రజలు తార్నాక జంక్షన్ వద్ద ఎదుర్కొంటున్న సమస్యలు, వాహనదారులకు జరిగే మేలు, తెరవాలంటే ఎలాంటి సమస్యలు తీసుకోవాలని విషయాలపై ఆరా తీసి త్వరలోనే తార్నాక జంక్షన్‌ను తెరిచేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న తార్నాక డివిజన్ కాలనీ వాసులు డిప్యూటీ మేయర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ యు టర్న్ సమస్యలు మోక్షం లభిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓయూ విద్యార్థినీల సమస్యను పరిష్కరించిన ఎన్ఎస్‌యుఐ



నవతెలంగాణ-ఓయూ

ఓయూ పీజీ మొదటి తరగతుల్లో ప్రవేశం పొందిన విద్యార్థినీలకు హాస్టల్ వసతి కేటాయించినప్పటికీ మెస్ (భోజనం) సౌకర్యం ఇప్పటీ వరకు కల్పించలేదు. దీంతో వివిధ ప్రాంతాల నుండి ప్రవేశం పొందిన విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఓయూ ఎన్ఎస్‌యుఐ కమిటీకి తెలిపారు. దీంతో ఓయు అధ్యక్షుడు మేడ శ్రీను తన బృందంతో సెంటినరీ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్‌కు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. వెంటనే మెస్‌ను ప్రారంభించి విద్యార్థినీల ఆకలిని తీర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన వార్డెన్ ఈ రాత్రి (శనివారం) నుండి మెస్ (భోజనం)ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎన్ఎస్‌యుఐ బృందానికి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, ప్రవీణ్ ఆర్ట్స్ కాలేజ్ జనరల్ సెక్రెటరీ, సురేష్, కార్తిక్, శివ ఓయూ బృందం సభ్యులు పాల్గొన్నారు.

వీసీ ప్రొ.నిత్యానందరావును సన్మానించిన ఓయూ జాక్ చైర్మెన్ కోత్తపల్లి తిరుపతి



నవతెలంగాణ-ఓయూ

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన ప్రొ. నిత్యానందరరావుని ఓయూ జేఏసీ చైర్మెన్ కోత్తపల్లి తిరుపతి కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం కోత్తపల్లి తిరుపతి మాటాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంను అకాడమిక్, పరిశోధన అభివృద్ధి పరంగా ముందుకు తీసుకుపోవడంలో వీసీ నిత్యానందరావు ఎప్పుడూ ముందంజలో ఉంటారన్నారు. ఆధునిక సమాజంలో పెరుగుతున్న సాంకేతికను ఉన్నత విద్యలో ప్రోత్సహించి మంచి ఫలితాలు రాబడుతారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించదానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రఘురాం, రంజిత్, శ్రీనివాస్, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువతి మృతి



నవతెలంగాణ-ఓయూ

ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో యువతి మృతి చెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన రోహిత (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. రోహిత శనివారం ఉదయం మెట్టు గూడ వైపు నుంచి ఉప్పల్ వైపు తన ద్విచక్రవాహనంపై వెళ్తుంది. తార్నాక జంక్షన్ దాటి, రిలయెన్స్ స్మార్ట్‌బజార్ ముందు నుంచి వెళ్తుండగా కోఠి నుంచి కుషాయిగూడకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ క్రమంలో రోహిత బస్సు చక్రాల కింద పడింది. ప్రమాదంలో యువతి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

స్వామి నారాయణ మందిరంలో అన్నకూట మహెూత్సవం

హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రసూల్‌పూరలోని స్వామి నారాయణ దేవాలయంలో శనివారం గుజరాతి సమాజా ధ్వర్యంలో అన్నకుట మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భజనలు కీర్తనలతో ప్రాంగణం హెూరెత్తింది. అనంతరం స్వామి వారికి 1000 రకాలకు వంటకాలను స్వామి నైవేత్యంగా సమర్పించారు. ఈ అన్న కోట మహెూత్సవ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజర య్యారు. వ్యాపారాలు విద్యతో పాటు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకో వాలని స్వామి నారాయణ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆత్మ చింతన దాస్ స్వామీజీ హాజరై ఆయన ప్రవచనామృతాలను అందించారు.

ఇండ్లపై తెగిపడిన హైటెన్షన్ వైర్లు

- ఎల్లారెడ్డిగూడలో ఇండ్లపైపడిన హై టెన్షన్ వైర్లు
- తొలగించాలంటూ స్థానికుల ఆందోళన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎల్లారెడ్డిగూడ డివిజన్‌లోని స్థానిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఆఫీస్‌కు సమీపంలో గల ఎల్లారెడ్డి గూడ వడ్డెర బస్తీలో శనివారం ఉదయం హై టెన్షన్ వైర్లు తెగి సబ్‌స్టేషన్ మీదుగా ప్రక్కన ఉన్న డీఈ ఆఫీస్, ప్రభుత్వ పాఠశాల మీదుగా స్థానిక బస్తీలోని ఇండ్లపై పడింది. భయపడిన స్థానిక ప్రజలు వెంటనే స్థానిక కార్పొరేటర్ వనజ శ్రీనివాస్ యాదవ్‌కు, విద్యుత్ లైన్ మాన్‌లకు, అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం అందజేశారు. అధికారులు ఎవరూ గంట వరకు స్పందించలేదు. వెంటనే కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, స్థానికులతో కలిసి ఎలక్ట్రికల్ డీఈ ఆఫీస్ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వనజ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో నలుగురు హై టెన్షన్ వైర్లు వల్ల చనిపోయారని 21-03-2022న అప్పటి బీఆర్ఎస్ నాయకురాలు ఎత్తిరి మనీలా (55) ఇదే హై టెన్షన్ వైర్లు తెగిపడి చనిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, విద్యుత్ శాఖ అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎవరూ పట్టించుకోలేదని, ఆమె కుటుంబానికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని నిరసనలో భాగంగా ఆమె ఫోటోను ఎలక్ట్రికల్ ఆఫీసు గోడకు తగిలించి భారీ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రమాదాలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లాలని, వెంటనే కావాల్సిన నిధులు మంజూరు చేసి ఇండ్ల పైన ఉన్న హై టెన్షన్ వైర్లను తొలగించి, స్థానిక ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు.

ఎలక్ట్రికల్ డీఈ వివరణ

ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ డీఈ ప్రేమ్ కుమార్‌ను వివరణ అడుగగా..గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను పూర్తిగా తొలగించి భూమి లోపల ఏర్పాటు చేయుటకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదన పంపించామని,

అయితే అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే హై టెన్షన్ వైర్లు తొలగించలేక పోయామని డీఈ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వామైన వెంటనే కావాల్సిన నిధులు మంజూరు చేస్తే ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను పూర్తిగా తొలగించి భూమి లోపల ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిధులు లేకపోవడంతోనే హై టెన్షన్ వైర్లు తొలగించలేక పోయామని తెలిపారు. ఇప్పుడు ఉన్న హై టెన్షన్ వైర్లు సబ్‌స్టేషన్‌పై నుండి, తమ ఆఫీస్‌పై నుండి కూడా వెళ్తున్నాయని, తమకు భయంగానే ఉందన్నారు. అవి ఎప్పుడు తెగిపడతాయో ఎవరూ ఊహించలేమన్నారు. వర్షం, ఈదురు గాలులు వచ్చినప్పుడు వైర్లు తెగిపోయే అవకాశం ఉంటుందన్నారు. శనివారం జరిగిన ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.

పార్ట్ టైం టీచర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఓయూ, కేయు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం), పియు, శాతవాహన విశ్వవిద్యాలయం, టియు, యంజియు, సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, మొదలగు విశ్వవిద్యాలయాల పార్ట్ టైం లెక్చరర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 10 సంవత్స రాలుగా విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను నూతన రాష్ట్ర ప్రభుత్వం, విద్యారంగాన్ని పునర్వ్యవస్థీకరించే కార్యక్రమం లో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు, నూతన వీసీల నియామకం, నూతన విద్యా మండలి సమావేశాలు సీఎం వీసీలతో సమావేశాలు నిర్వహించడం, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు, ఈ మొత్తం కార్యక్రమం రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను పునర్నిర్మించనుందనే విషయం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తుందని, గత ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకులు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాకుండా అడ్డుకొని పార్ట్ టైం అధ్యాపకులను నయా వెట్టి చాకిరీ వ్యవస్థ వైపు నెట్టివేసింది. ఈ ప్రజా పాలనలో వ్యవస్థలను మార్పులో భాగంగా పార్ట్ టైం టీచర్ల వ్యవస్థలో మార్పు జరిగి పార్ట్ టైం అధ్యాపకులను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్‌గా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలలో వెలుగు నింపుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన లోగోను ఆవిష్కరించారు.

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల హర్షం

- సీఎం రేవంత్ రెడ్డి పాలన ఓ స్వర్ణ యుగం



నవతెలంగాణ-ఓయూ

మూడవ తరగతి నుండి పీజీ విద్య వరకు 7 ఏండ్ల తర్వాత భోజన ధరలు (డైట్ చార్జీలు) పదహారేండ్ల తర్వాత అలంకరణ వస్తు ధరలు (కాస్మోటిక్ చార్జీలు) ఏకంగా 40 శాతం పెంచటాన్ని హర్షిస్తూ శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి నిరుద్యోగులు రేవంత్ రెడ్డి మాస్కులు ముఖానికి ధరించి కృతజ్ఞతలు తెలిపే ఫ్లకార్డులు పట్టుకొని వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన విద్యార్థి నిరుద్యోగుల పాలిటి స్వర్ణయుగమని అభివర్ణించారు. మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు రూ.950 గా ఉన్న డైట్ చార్జీలను రూ.1330కు పెంచారు. 8వ నుండి పదవ తరగతి వరకు రూ.1100 ఉన్న డైట్ చార్జీని రూ. 1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1500 నుండి రూ.2100 డైట్ చార్జీలను సీఎం రేవంత్ రెడ్డి పెంచి విద్యార్థులకు మేలు చేశారని తెలిపారు. పదహారేళ్ల తర్వాత అలంకరణ సామాగ్రి ధరలను మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు బాలికలకు రూ.55ల నుండి రూ.175లకు, 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు బాలికలకు రూ.75ల నుండి రూ.275లకు, బాలురకు మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు రూ.62లు ఉన్న ధరను రూ.150కు పెంచారని ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు రూ.62లు ఉన్న ధరను రూ.200లు పెంచారని మానవతారాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓయు నాయకులు పట్ల నాగరాజు, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓయు నాయకులు దుర్గం వినోద్, విద్యార్థిని నిరుద్యోగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ హేమంత్ చౌదరి, ఓయూ నిరుద్యోగ జేఏసీ నాయకులు మల్లికార్జున్, అశోక్, సాయి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఓయూ వీసీ ప్రొ.కుమార్



నవతెలంగాణ-ఓయూ

తనపై విశ్వాసంతో ప్రతిష్టాత్మక అజ్ వీసీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రొ. కుమార్ మొలుగారం కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని, ఓయూను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇటీవలే నియమితులైన రాష్ట్ర విశ్వవిద్యాలయాల వీసీలు ఉన్నత విద్యామండలి చైర్మెన్, వైస్ చైర్మెన్‌తో సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఉన్నత విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకురావాల్సిన సంస్కరణలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా కేవలం ప్రతిభ, సామాజిక సమీకరణలతో మాత్రమే వీసీలను నియామకం జరిగిందని వీసీలకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని కోరారు. విద్యాసంస్థలు డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులకు అవసరమైన కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.

షిర్డీ సాయి అందరివాడు.. దుష్ప్రచారాలు వద్దు



- షిరిడి సాయి విశ్వ సామజ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

సాయి తత్వంతో ప్రజలందరూ ఏకం కావాలని సాయిని దత్తాత్రేయ రూపంలో అలాగే ఇతర దేవతల ఆరాధనలో ఆయన్ని ఒకరిగా చూడాలో తప్ప విమర్శలు చేయడం తగదనీ సాయి భక్తుడు మైనంపాటి ప్రసాద్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది ఈ మధ్య షిర్డీ సాయిని దూషిస్తూ మాట్లాడుతున్నారని ఆయనను ఒక మతానికి పరిమితం చేస్తూ మాట్లాడుతున్నారని, అటువంటి వారి ఆరోపణలను ఖండిస్తున్నామని ప్రసాద్ తెలిపారు. సాయి భక్తులు అందరూ సంఘటితం కావాలని సాయి బాబా ఏ మతానికి చెందిన వారు కారనీ దానికి కావాల్సిన ఆధారాలతోనే తను సమావేశంలో మాట్లాడుతున్నట్లు తెలిపారు. విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సాయి భక్తులు ఎం.జ్యోతి, రుద్రే నగేష్, కృష్ణ చైతన్యలు పాల్గొన్నారు.

సమన్యాయానికి కుల గణన తోడ్పాటు



- ఎంపీ సురేష్ షట్కర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపడిన కులగణనతో జనాభా ఆధారంగా అన్ని వర్గాలకు సమన్యాయం లభిస్తుందని పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షట్కర్, సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పటోళ్ల సంగమేశ్వర్, దినేష్ పటేల్, సూర్య శ్రావణిలతో కలసి నాలుగవ తేదీ నుంచి ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి కులగణాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని యోజనతో బ్రోచర్‌ని ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. కుల గణన కోసం వచ్చే అధికారులకు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో ఒక క్రమ పద్ధతిలో ప్రజలు అధికారులకు సమగ్ర వివరాలు అందించడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు కులగణన ప్రామాణికం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సమాజంలో తక్కువ జనాభా కలిగిన వర్గాలు అత్యధిక ప్రయోజనాలు పొందుతూ అధిక జనాభా కలిగిన వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయన్నారు. వాటిని సరి చేసేందుకే తమ నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన జరగాలని కోరుకున్నట్లు చెప్పారు. ఆయన ఆశయాల మేరకే రాష్ట్రంలో కులగరణ జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు పాటిల్, శెట్టి శివకుమార్, రాచప్ప, శివ శరణ్,మధు,రఘు,రాకేష్, మహేష్, పృధ్వీరాజ్, రాజు శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై సిబ్బందికి శిక్షణా తరగతులు

- ప్రతి ఇంటి యజమాని నుండి వివరాలు సేకరించాలి
- ప్రతి ఇంటి తలుపులకు సర్వే పూర్తి చేసినట్లు స్టిక్కర్లు అంటించాలి
- జీహెచ్ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియ సుల్తానా



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసీ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం యూసుఫ్ గూడ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ డివిజన్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆరోగ్య-కుటుంబ వెల్ఫేర్ ఆఫీసు సర్వేలో పాల్గొనే అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్‌లకు, జీహెచ్ఎంసీ ఉద్యోగస్తులకు రాబోయే సామాజిక-ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులాలకు సంబంధించిన శిక్షణా సమావేశాలు నిర్వహించారు. (ఎస్ఈఈఈపీసీ) సర్వే. యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ జకియ సుల్తానా, డీపీఓ వెంకట కృష్ణారావు పర్యవేక్షణలో (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) శ్రీమతి వాని, శ్రీమతి లక్ష్మి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సెషన్‌లలో అధికారులు, సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు , ప్రయివేటు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. సర్వే కోసం సూపర్‌వైజర్లు ఎన్యూమరేటర్‌లు ఎస్ఈఈఈపీసీ సర్వేలో పాల్గొని సర్కిల్ 19 పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించడం ద్వారా సమగ్ర డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. వారు తెలిపిన ముఖ్యమైన విషయాలు, ఒక్కో ఎన్యుమరేటర్ 150 ఇండ్లను సందర్శిస్తారు. సూపర్‌వైజర్లు 10 ఎన్యుమరేటర్ బ్లాకులను పర్యవేక్షిస్తారు. ఎన్యుమరేటర్‌లు ప్రతి ఇంటిపై సర్వే స్టిక్కర్‌ను వర్తింపజేస్తారు . పౌరుల నుండి వివిధ అంశాలపై డేటాను సేకరించడానికి నిర్దేశించిన 75-నిలువుల ప్రొఫార్మాను పూర్తి చేస్తారు. భవిష్యత్ ప్రణాళిక , అభివృద్ధిని తెలియజేయడానికి సామాజిక-ఆర్థిక డేటాను సేకరించడానికి రాష్ట్రవ్యాప్త ప్రయత్నంలో భాగంగా, యూసఫ్‌గూడ సర్కిల్ 19 పరిధిలో డేటా సేకరించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా తెలిపారు.

ఘనంగా సదర్ సమ్మేళన ఉత్సవాలు





నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూ బోయిన్‌పల్లి కాంసారి బాజార్ జయనగర్ చౌరస్తా బోయినపల్లి యాదవ సంఘాల ఆధ్వర్యంలో సదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సదర్ కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అలంకరించిన దున్నపోతులతో ప్రదర్శన నిర్వహించారు. చిన్నతోకట్ట, కాంసారి బాజార్, జయనగర్ చౌరస్తాలో సదర్ సమ్మేళన ఉత్సవాలు నిర్వహించారు. బోయిన్‌పల్లిలో పలు ప్రాంతాల్లో జరిగిన సదర్‌లో మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యుడు పాండు యాదవ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు యాదవులు నిర్వహించిన సదర్ సమ్మేళనంలో కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవులను సన్మానించారు.

సదర్ సమ్మేళనలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం

పాత బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సదర్‌లో పాల్గొన్నారు. తన డివిజన్ నుండి వచ్చిన యాదవులకు స్వాగతం పలికి సన్మానించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ది జింజీర్, గార్లిక్, పొటాటో, మర్చంట్స్, అసోసియేషన్, నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం సిద్ధి అంబర్ బజార్ వద్ద ఉన్న తారక్ హెూటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అఫ్జల్ గంజ్ ఎస్ఐ జగదీష్, బీజేవైఎం సెంట్రల్ జిల్లా సెక్రెటరీ దేవర వంశీలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎం.నరేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా సురేష్ జార్జ్, కోశాధికారిగా డి. శశికాంత్, ఉపాధ్యక్షులుగా డి.అనంతరం, కలీం, డి.శివకుమార్, జాయిన్ సెక్రటరీగా డి. గోపాల్ యాదవ్, గౌరవ సలహాదారులుగా క్యాథమ్ రాధాకృష్ణ, ప్రవీణ్ ఓరా, సి. పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా సైదా వలి, బి.మల్లేష్, ఏ శేషాద్రి గౌడ్, ఇర్షాద్, రితేష్ ఓజ, సచిన్(లాలా), జేమ్స్, మురళి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు.

తొమ్మిది మంది జలమండలి ఉద్యోగులకు పదోన్నతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



జలమండలిలో తొమ్మిది మంది ఉద్యోగులకు పదోన్నతి లభించింది. బోర్డులో జనరల్ పర్పస్ ఎంప్లాయి (జీపీఈ)గా పనిచేస్తున్న తొమ్మిది మందికి అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో ఏడుగురుని అసిస్టెంట్ (ఎఫ్ అండ్ ఏ), ఇద్దరిని అసిస్టెంట్ (పీఅండ్ఏ) విభాగానికి కేటాయించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డి ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పీ అండ్ ఏ సీజీఎం అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

4న రాము కవితా

సంపుటి మధురోహలు సమీక్ష

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 4వ తేదీన ప్రసిద్ధ కవి డాక్టర్ ఎంకె. రాము రచించిన మధురోహలు కవితా సంపుటిపై చర్చా గోష్ఠి ఉంటుందని ప్రముఖ సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు రసమయి తెలిపారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ ఏళ్లూరి శివా రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. సాహితీ వేత్త డాక్టర్ టి. గౌరీ శంకర్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు, ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ నరసింహప్పలు సంపుటిని సమీక్ష చేస్తారని తెలిపారు. అంతకంటే ముందు కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

